కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 17, మే 2026 16 పేజీలు





## అంతరాష్ట ముఠాల కదలికలపై నిరంతర

# నిఘా

కమిషనరేట్ పరిధిలో భద్రత కట్టుదిట్టం

బ్యాంకులు, వాణిజ్య సంస్థల యాజమాన్యాలకు సిపి పలు సూచనలు



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: నగరంలో అంతరాష్ట్ర సాయుధ ముఠాలు బ్యాంకులు, జ్యువెలరీ షాపులు, ఆర్థిక సంస్థలను లక్ష్యంగా చేసుకుని నేరాలకు పాల్పడుతున్న నేపథ్యంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అత్యంత కట్టుదిట్టమైన ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల పీఎంజే జ్యువెలర్స్ లో జరిగిన ఘటనను దృష్టిలో ఉంచుకుని, కమిషనరేట్ పరిధిలోని అన్ని వ్యాపార, ఆర్థిక సంస్థల యాజమాన్యాలు, సెక్యూరిటీ ఏజెన్సీలు తగిన రక్షణ సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.

2లో



# బీజేపీ నాయకుల ధర్నా

కేంద్రీయ విద్యాలయం కోసం పోరాటం

బీజేపీ ఆందోళనతో ఉద్రిక్తంగా మారిన తహసీల్ చౌరస్తా

మహిళా నాయకురాలు డాక్టర్ భోగ శ్రావణిని సహా పలువురు అరెస్ట్

2 లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కేంద్రీయ విద్యాలయానికి స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు చేపట్టిన ధర్నా ఉద్రిక్తతకు దారితీసింది. ఈ నెల 18న నిర్వహించనున్న ఎంపీ ధర్మపురి అరవింద్ ధర్మదీక్షకు పోలీసులు అనుమతులు నిరాకరించడంతో బీజేపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో జగిత్యాల తహసీల్ చౌరస్తా వద్ద బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ భోగ శ్రావణి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు.









# నిరంతర నిఘా

## కమిషనరేట్ పరిధిలో భద్రత కట్టుదిట్టం

### బ్యాంకులు ,వాణిజ్య సంస్థల యాజమాన్యాలకు సిపి పలు సూచనలు



**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** నగరంలో అంతరాష్ట్ర సాయుధ ముఠాలు బ్యాంకులు, జ్యువెలరీ షాపులు, ఆర్థిక సంస్థలను లక్ష్యంగా చేసుకుని నేరాలకు పాల్పడుతున్న నేపథ్యంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అత్యంత కట్టుదిట్టమైన ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల పీఎంజే జ్యువెలర్స్ లో జరిగిన ఘటనను దృష్టిలో ఉంచుకుని, కమిషనరేట్ పరిధిలోని అన్ని వ్యాపార, ఆర్థిక సంస్థల యాజమాన్యాలు, సెక్యూరిటీ ఏజెన్సీలు తగిన రక్షణ సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ప్రముఖ వాణిజ్య సంస్థల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, క్యాష్ కౌంటర్లు, లాకర్ రూములు కవర్ అయ్యేలా హైరిజల్యూషన్ నైట్ విజన్ సీసీటీవీ కెమెరాలను నిరంతర విద్యుత్ బ్యాకప్‌తో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. సీసీ ఫుటేజీని కనీసం 90 రోజుల పాటు భద్రపరచాలని సూచించారు. సమీప పోలీస్ స్టేషన్, కంట్రోల్ రూమ్‌లకు అనుసంధానించబడిన బర్గర్ అలారాలు, పానిక్ బటన్లను అమర్చడంతో పాటు, గుర్తింపు పొందిన శిక్షణ కలిగిన సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలని స్పష్టం చేశారు. అలాగే నగదు లేదా బంగారం రవాణా సమయాల్లో తీవ్ర గోప్యత పాటించాలని, సంస్థల్లో పనిచేసే రెగ్యులర్, తాత్కాలిక సిబ్బందికి పోలీస్ వెరిఫికేషన్ తప్పనిసరిగా చేయించాలని ఆదేశించారు. హెల్మెట్ ధరించి అనవసరంగా లోపలికి వచ్చే వారి పట్ల, పరిసరాల్లో రెక్కీ నిర్వహిస్తున్నట్లు అనుమానం వచ్చే వారి పట్ల యాజమాన్యాలు, సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో సాయుధ నేరగాళ్లను నేరుగా ఎదుర్కొని ప్రాణాల మీదకు తెచ్చుకోకుండా, కస్టమర్ల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అంతరాష్ట్ర వ్యవస్థీకృత నేరాలను సమర్థవంతంగా అడ్డుకోవడంలో ప్రజల, వ్యాపారుల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అనుమానాస్పద కదలికలు కనిపించినా, గుర్తుతెలియని వ్యక్తులు నిఘా వేసినట్లు గమనించినా, లేదా అనుమానాస్పద వాహనాలు నిలిపి ఉంచినా వెంటనే పోలీసులకు లేదా ఖిడయల్ 100/112ఖి కు సమాచారం అందించి సహకరించాలని కోరారు.



## భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా

# సమన్వయంతో అధికారులు చర్యలు చేపట్టాలి...



**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** సరస్వతి నది అంత్య పుష్కరాలు ఈ నెల 21వ తేదీ నుండి జూన్ 1 వరకు కాళేశ్వరం దేవస్థానంలో ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ పుష్కరాలలో సుమారు 30 నుండి 40 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ఏర్పాట్లపై శనివారం డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... మే 21 ఉదయం 5:43 గంటలకు కాంచీ కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి పుష్కర స్నానంతో ఈ పుష్కరాలు ప్రారంభమవుతాయని తెలిపారు. అదే రోజు రాష్ట్ర గవర్నర్ కూడా పవిత్ర స్నానంలో పాల్గొననున్నారన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కాళేశ్వరం ఆలయం పరిసరాల్లో పారిశుద్ధం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మంత్రి సురేఖ మాట్లాడుతూ... ఇటీవల విజయవంతంగా నిర్వహించిన మేడారం జాతర తరహాలో ఈ పుష్కరాలను నిర్వహించాలని అన్నారు. ప్రతి రోజు ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు పాల్గొని పుణ్యస్నానాలు చేయనున్నారని తెలిపారు. ఉదయం హోమాలు, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ భారీగా భక్తులు రానున్న నేపథ్యంలో పారిశుద్ధం, రవాణా, తాగునీరు, భద్రత, ప్రోటోకాల్ వంటి అన్ని అంశాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజ రామయ్యర్ మాట్లాడుతూ గతంలో 2012లో జరిగిన పుష్కరాలకు సుమారు 2 లక్షల మంది మాత్రమే హాజరయ్యారని, కానీ గత ఏడాది జరిగిన ఆది పుష్కరాలకు 40 లక్షల మంది భక్తులు వచ్చినట్లు తెలిపారు. ఈసారి పుష్కరాలలో ప్రతిరోజూ హోమాలు, హారతులు, తెప్పోత్సవం, పిండప్రదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రత్యేక మ్యూజియంను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. రవాణా శాఖ తాత్కాలిక బస్ స్టేషన్లు, షటిల్ సేవలు ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఆర్ డబ్ల్యూఎస్ శాఖ ద్వారా తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, శుభ్రత చర్యలు చేపడుతోందన్నారు. వైద్యశాఖ వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, అత్యవసర వైద్య సదుపాయాలు అందించనుందని తెలిపారు పోలీసు శాఖ పార్కింగ్ సదుపాయాలు, ట్రాఫిక్, సీసీ కెమెరాలు, వాచ్ టవర్లు, భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఇంధన శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్. ముకుం దరెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, పంచాయతి రాజ్ కమిషనర్ అనితా రామచంద్రన్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌తో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి అంత్య పుష్కరాల మహోత్సవానికి విచ్చేయండి..

## మంత్రులకు ఆహ్వాన పత్రిక అందించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్

**మహాదేవపూర్, మే 16,** ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ఈనెల 21 నుండి అత్యంత వైభవంగా జరగనున్న సరస్వతి అంత్యపుష్కరాలకు హైదరాబాద్ లో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దనసరి సీతక్క, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి వేముల శ్రీనివాస్ లకు దేవాదాయ ప్రిన్సి పల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎం హనుమంతరావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అంత్యపుష్కరాల ఆహ్వాన పత్రికను అందించారు. సరస్వతి అంత్య పుష్కరాలలో పవిత్ర పుణ్య స్నానాలు ఆచరించి శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి వార్లను దర్శించుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో కాళేశ్వ రం దేవస్థానం ఈఓ ఎస్ మహేష్, ఉప ప్రధాన అర్చకులు పనకంటి ఫణింద్ర శర్మ, వేద పండితులు వైకుంఠపాండా తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి నాయకుల ధర్నా

## కేంద్రీయ విద్యాలయం కోసం పోరాటం

### బీజేపీ ఆందోళనతో ఉద్రిక్తంగా మారిన తహసీల్ చౌరస్తా

### మహిళా నాయకురాలు డాక్టర్ భోగ శ్రావణిని సహా పలువురు అరెస్ట్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కేంద్రీయ విద్యాలయానికి స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు చేపట్టిన ధర్నా ఉద్రిక్తతకు దారితీసింది. ఈ నెల 18న నిర్వహించనున్న ఎంపీ ధర్మపురి అరవింద్ ధర్మదీక్షకు పోలీసులు అనుమతులు నిరాకరించడంతో బీజేపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో జగిత్యాల తహసీల్ చౌరస్తా వద్ద బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ భోగ శ్రావణి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. "జగిత్యాల విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్రీయ విద్యాలయం అవసరం" అంటూ బీజేపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. ప్రభుత్వం కావాలనే కేంద్రీయ విద్యాలయ ఏర్పాటును అడ్డుకుంటోందని ఆరోపించారు. ఆందోళన తీవ్రరూపం దాల్చడంతో పోలీసులు భారీగా మోహరించి నిరసనకారులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో డాక్టర్ భోగ శ్రావణితో పాటు పలువురు బీజేపీ కార్యకర్తలను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకుని ఈడ్చికెళ్లారు. మహిళా నాయకురాలు అని కూడా చూడకుండా పోలీసులు వ్యవహరించారంటూ బీజేపీ శ్రేణులు మండిపడ్డాయి. పోలీసులు ఈడ్చికెళ్లే సమయంలో జరిగిన తోపులాటలో డాక్టర్ భోగ శ్రావణికి స్వల్ప గాయాలు అయినట్లు సమాచారం. ఆమెను అదుపులోకి తీసుకెళ్తున్న దృశ్యాలు అక్కడ ఉద్రిక్తతను మరింత పెంచాయి. తమ నాయకురాలిపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారని కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్ భోగ శ్రావణితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ కూడా బీజేపీ కార్యకర్తలు ఆందోళన కొనసాగిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్రీయ విద్యాలయానికి స్థలం కేటాయించే వరకు పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ, "జగిత్యాల యువతకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో మేము పోరాటం చేస్తున్నాం. ధర్మదీక్షకు అనుమతి ఇవ్వకుండా ప్రజాస్వామ్య హక్కులను ప్రభుత్వం కాలరాస్తోంది. పోలీసులు బలప్రయోగంతో ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తున్నారు. అయినా మా పోరాటం ఆగదు" అని హెచ్చరించారు. జగిత్యాలలో చోటుచేసుకున్న ఈ ఘటనతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. కేంద్రీయ విద్యాలయం అంశం జిల్లాలో ప్రధాన రాజకీయ చర్చగా మారింది.





## ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని ఎంఈఓ కు వినతి పత్రం...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని ఎంఈఓ హేమలత కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జల శ్రీకాంత్ మాట్లాడుతూ



ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్ర చట్టం లేకపోవడం వల్ల యాజమాన్యాలు వారి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రుల దగ్గర నుండి ఫీజుల దోపిడి చేస్తున్న పరిస్థితి జిల్లాలో నెలకొందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రైవేట్ విద్య రాష్ట్రంలో లేకుండా చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను వారి ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు ప్రారంభిస్తున్న పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని తెలిపారు. తల్లిదండ్రులను హౌడింగులు, సోషల్ మీడియాలో ప్రచారాలు చేస్తూ తల్లిదండ్రులను ఆకర్షించడం జరుగుతుందని, నూతన పాఠశాలలు అనుమతులు లేకుండా జిల్లాలో చాలావరకు అపార్ట్మెంట్లలో ప్రారంభిస్తున్న పరిస్థితి కనిపిస్తుందని తెలిపారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక చాలా మంది విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ పాఠశాలలో విద్య శాఖ అధికారి ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండి సిద్ధిక్, నాయకులు శివకుమార్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల కమిటీ వేయడం తెలంగాణ ఉద్యమకారుల విజయం... .

**.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్...**

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారుల కమిటీ వేయడం తెలంగాణ ఉద్యమకారుల విజయం అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఓరిగంటి ఆనంద్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండల కేంద్రంలో సీనియర్ తెలంగాణ



ఉద్యమకారుడు టంగుటూరి రాజ్ కుమార్ ఆహ్వానం మేరకు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా అనేక రూపాల్లో వివిధ దశల్లో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం ప్రతిబింబించే విధంగా పోరాటాలు చేయడం జరిగిందని కమిటీ వేయడాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్వాగతిస్తుందని తెలిపారు. వేసినటువంటి కమిటీ ప్రతి తెలంగాణ ఉద్యమకారుడికి మేలు జరిగే విధంగా కమిటీ క్రైటీరియా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ జిల్లా చైర్మన్ కుమారస్వామి సీనియర్ ఉద్యమకారులు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ టంగుటూరి రాజ్ కుమార్, యేబూషి శ్రీనివాస్ ,కనకం విద్యాసాగర్, పొట్టాల మల్లేష్, ఆవుల తిరుపతి, బోనగిరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్ కేజీబీవీ ఇంటర్ స్టేట్ టాపర్‌కు క్యాష్ ప్రైజ్.

**కమలాపూర్ కేజీబీవీ మెరుపు:**

**స్టేట్ టాపర్ దివ్యకు రూ.25 వేల పురస్కారం**

**కమలాపూర్: ప్రభాతవార్త.**

కమలాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని సి.హెచ్.దివ్య 1000 మార్కులకు 991 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో టాపర్‌గా నిలిచింది. ఈ ఘనత సాధించిన దివ్యకు 'ప్రజా పాలన ప్రగతి పాలన' కార్యక్రమంలో



భాగంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రానా, ఎంపీ కె.కేశవరావు చేతుల మీదుగా రూ.25 వేల నగదు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా కేజీబీవీ కళాశాల ప్రిన్సిపాల్ అర్చన, అధ్యాపక బృందం దివ్యను ఘనంగా అభినందించారు. ప్రిన్సిపాల్ అర్చన మాట్లాడుతూ దివ్య క్రమశిక్షణకు, పట్టుదలకు మారుపేరు అని, కష్టపడి చదివితే ఏ లక్ష ్యమైనా సాధ్యమని నిరూపించిందని కొనియాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థిని అయినా తన ప్రతిభతో రాష్ట్ర స్థాయిలో మన కేజీబీవీ పేరును నిలబెట్టడం గర్వకారణమని అన్నారు. ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ప్రతిరోజూ సాధన చేసే దివ్య నేటి విద్యార్థినులకు స్ఫూర్తిదాయకమని, ఈ విజయం వెనుక దివ్య తల్లిదండ్రుల ప్రోత్సాహం, అధ్యాపకుల కృషి ఉందని తెలిపారు. భవిష్యత్తులో దివ్య దేశానికే గర్వకారణంగా నిలుస్తుందని ఆమె ఆకాంక్షి ంచారు. దివ్య విజయం కేజీబీవీలో చదివే వందలాది బాలికలకు ఆదర్శంగా నిలుస్తుందని ప్రిన్సిపాల్ అర్చన పేర్కొన్నారు.

## ధాన్యం అన్లోడ్ లో వేగం పెంచాలి

**రైస్ మిల్లర్లకు తహసీల్దార్ ఆదేశాలు**

**తనిఖీ చేపట్టిన తహసీల్దార్ విజయ్ కుమార్**

**మానకొండూర్, ప్రభాతవార్త :**

వాహనాలలో రైస్ మిల్ కు వచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా త్వరితగతిన దిగుమతి చేసుకోవాలని తహసీల్దార్ విజయ్ కుమార్ రైస్ మిల్ యజమానులను ఆదేశించారు. శనివారం మానకొండూరు మండలం



సదాశివపల్లి లోని బాలాజీ రైస్ మిల్లును తహసీల్దార్ విజయ్ కుమార్, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ సురేందర్ సందర్శించి ధాన్యం దిగుమతి, అన్‌లోడింగ్ ప్రక్రియను తనిఖీ చేశారు. అనంతరం తహసిల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి కటింగ్‌లు, అక్రమ కోతలు అనుమతించబోమని స్పష్టం చేశారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే అన్‌లోడింగ్ పూర్తి చేయాలని సూచించారు. నిరక్ష ్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నేరాలు-దారుణాలు

## చంపుతామని బెదిరించి వసూళ్లు... ముగ్గురు నిందితుల అరెస్ట్

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

బెదిరించి వసూళ్లకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల ముఠాను కరీంనగర్ రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని వావిలాలపల్లి రామాలయం సమీపంలో ఉంటున్న పుతుపరంబిల్ రోహన్ (19) ఈ నెల 13వ తేదిన తీగలగుట్టపల్లి శివారు



లోని బాక్స్ క్రికెట్ వద్ద కి క్రికెట్ ఆడేందుకు తన స్నేహితులతో కలిసి వెళ్లాడు. సమీపంలోని కిరాణం షాపు వద్ద నిలబడి ఉండగా కరీంనగర్ లోని దుర్గమ్మగడ్డకు చెందిన దావ దర్శన్ (27) కరీంనగర్ గాంధీనగర్ కు చెందిన కాసారపు రోహిత్ కుమార్ అలియాస్ రిషి (22)లు అక్కడికి వచ్చి తనను కొద్ది దూరం తీసుకెళ్లారు. అక్కడకు వెళ్లిన తరువాత రోహన్ ను చితకబాదుతూ డబ్బులు ఇవ్వాలని బెదిరించారు. తనవద్ద డబ్బులు లేవని చెప్పినా వినిపించుకోకుండా హింసిస్తూ మరికొంత దూరం తీసుకెళ్లి చంపుతామని బెదిరించారు. ఇంతలో అక్కడకు దర్శన్, రోహిత్ ల స్నేహితుడు గణేష్ నగర్ లో నివసిస్తున్న కొనగాని మధు (25) కూడా చేరుకుని బెదిరించారు. అక్కడే ఉన్న బావిలోకి తోసి చంపేస్తామని హెచ్చరించారు. దీంతో భయపడిపోయిన రోహన్ తనవద్ద ఉన్న ఐఫోన్ వారికి అప్పగించాడు. రోహన్ ను ముగ్గురు నిందితులు కారులో ఎక్కించుకుని వావిలాలపల్లి రామాలయం వద్ద దింపి ఈ విషయం ఎవరికైనా చెప్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. దీంతో భయపడిపోయిన బాధితుడు ఈ నెల 14న పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తుండగా శనివారం బొమ్మకల్ బైపాస్ రోడ్డులోని సమీర్ దాబా వద్ద అరెస్ట్ చేశామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి తెలిపారు. నిందితులు దావ దర్శన్ పై త్రీ టౌన్ లో ఇప్పటికే 3 కేసులు, రోహిత్ కుమార్ పై పోక్సో కేసు టూటౌన్ లో, మధుపై 1 టౌన్ లో గంజాయి కేసు నమోదయ్యాయని బెయిల్ పై బయటకు వచ్చిన వీరు నేర ప్రవృత్తిని కొనసాగిస్తున్నారని తెలిపారు. నిందితుల నుండి స్విఫ్ట్ డిజైర్ కారు, బాధితుని ఐ ఫోన్ తో పాటు మరో మూడు మొబైల్ ఫోన్లు, రూ. 5 వేల నగదు స్వాధీనం చేసుకున్నామని సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## కుటుంబ బాధ్యతతో పాటు మహిళా ఆరోగ్యం ముఖ్యం

**హుజురాబాద్, ప్రభాత వార్త:**

మహిళలు తమ కుటుంబ బాధ్యతలతో పాటు సొంత ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని హుజురాబాద్ డిప్యూటి డీఎంహెచ్ఓ డాక్టర్ గొట్టే శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఝాన్సీ మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ఆరోగ్య అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ప్రతి మహిళా తన ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్య మహిళా కార్యక్రమంలో అన్ని రకాల రక్త పరీక్షలు చేయించుకోవాలని కోరారు. 14 సంవత్సరాలు నిండిన బాలికలకు గర్భస్థ క్యాన్సర్ రాకుండా తప్పనిసరిగా హెచ్.పి.వి టీకాలు ఇప్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్, ఆరోగ్య బోధకులు పంజాల ప్రతాప్, మహిళా సంఘం నాయకురాలు పాల్గొన్నారు.



కోరుట్ల వార్త

# భక్తి భావంతో సాగిన అన్నపూర్ణ అమావాస్య మహా అన్నప్రసాద వితరణ

కోరుట్ల, ప్రభాతవార్త :

సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని జవహర్ రోడ్ లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో నిర్వహించిన అన్నపూర్ణ అమావాస్య మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తి, సేవా భావం, ఆధ్యాత్మికతల సమ్మేళనంగా అత్యంత ఘనంగా జరిగింది. అమావాస్య అనే పవిత్ర దినాన పితృదేవతల తృప్తి కోసం నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుమారు 800 మందికి పైగా భక్తులు పాల్గొని మహా అన్నప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. ఆలయ ప్రాంగణం మొత్తం "జై శ్రీరామ్" నామస్మరణతో మార్మోగి ఆధ్యాత్మిక వాతావరణం అలుముకుంది. కార్యక్రమానికి ముందు అర్చకులు పాలెపు జయరామ శర్మ వైదిక నిర్వహణలో గోపూజ, అన్నపూర్ణ మాత పూజలను శాస్త్రోక్తంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షుడు మంచాల జగన్ మాట్లాడుతూ !!అన్నపూర్ణ మాత కృపతో ప్రతి అమావాస్య రోజున పట్టణంలోని ఏదో ఒక ప్రాంతంలో ఈ అన్నప్రసాద సేవను నిరంతరంగా కొనసాగిస్తామనిసి, భక్తుల సహకారం, దాతల ఆదరణ, స్వచ్ఛంద సేవకుల అంకితభావమే ఈ కార్యక్రమ విజయానికి ప్రధాన కారణమన్నారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద కమిటీ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వడిగెల శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ ఇందూరి తిరుమల వాసు, కమిటీ కన్వీనర్ గంప శివకుమార్, శ్రీరాములు జలేందర్, మంచాల రమేష్, కట్కం రంజిత్, కంఠం సదాశివ్, పల్లెర్ల మహేందర్, రాజేంద్ర ప్రసాద్, చిద్రాల వినోద్, లింగ ఉదయ్, అల్లాడి మహేష్, బండ్ల రవి, ఓటరికారి చిన్న రాజన్న, శ్రీపతి రమేష్, ఎలిమిల్ల మనోజ్, కృష్ణప్రహ్లాద్, మానుక రజనీకాంత్ తాటికొండ ఆంజనేయులు, వనపర్తి ఆంజనేయులు, ఆడెపు నరేష్,నార్ల ప్రకాష్, వాద శ్రీనివాస్, రామగిరి మధు, పడాల గణేష్, కంటాల భాస్కర్, అడ్వాల ప్రభాకర్, గరిపెల్లి శ్రీనివాస్ మహిళా సభ్యులు రోజారమణి, రమ్య, వాణి, సుజాత, మాధవి, సునీత, రమ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి నిధుల కోసం వేం నరేందర్ రెడ్డిని కలిసిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :



కోరుట్ల నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనుల కు నిధుల మంజూరి కోసం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలను నరేందర్ రెడ్డి వివరించారు. వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారని కృష్ణారావు తెలిపారు.

## రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ సత్యప్రసాద్

కథలాపూర్, ప్రభాతవార్త :



జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు, నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. శనివారం కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలో ఉన్న కొత్త సురేష్, జి.కె.ఎస్, అమీర్ రైస్ మిల్లులను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మిల్లులలో ధాన్యం నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియ, లోడింగ్, అన్‌లోడింగ్ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ పరిశీలించి సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని, మిల్లుల వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని, మిల్లింగ్ పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని మిల్లర్లకు సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ధాన్యం నిర్వహణ చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, ఎంఆర్వో రమేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా తిరుమల గంగాధర్ నియామకం

**పార్టీ కోసం పని చేసిన వారికి పదవులు...**

**నియామక పత్రాన్ని అందజేసిన జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య**

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తిరుమల గంగాధర్ ని నియమితులయ్యారు. పార్టీ అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా తిరుమల గంగాధర్ ను తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, జువ్వాడి శేఖర్ రావుల ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు ప్రియ శిష్యునిగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు పట్టణంలో ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్న తిరుమల గంగాధర్ కు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామకం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వృద్ధుల పోషణ విస్మరిస్తే జైలుకే

**జగిత్యాల ఆర్డీవో పి. మధు సూదన్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త



వృద్ధ తల్లి దండ్రుల పోషణ విస్మరించి, వేధింపులకు గురిచేస్తే వారి కొడుకులకు, కోడళ్ళకు, కూతుర్లకు,వారసులకు జైలు శిక్ష విధిస్తామని, తల్లి దండ్రుల నుంచి కొడుకులు, కూతుర్లు పొందిన ఆస్తులను తిరిగి వారి తల్లి దండ్రుల పేరిట పట్టా మార్పిడి జరుగుతుందని జగిత్యాల డివిజన్ వయో వృద్ధుల సంరక్షణ ట్రిబ్యునల్ అధికారి ఆర్డీవో పి. మధు సూదన్ హెచ్చరించారు. శనివారం వయో వృద్ధుల సంరక్షణ చట్టం కింద వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆర్డీవో మధుసూదన్ రాయికల్ మండలం మూటపల్లి గ్రామానికి చెందిన ఏనుగు లింగారావు, సారంగాపూర్ మండలం కొనాపూర్ గ్రామానికి చెందిన గడుప బక్కవ్వ, జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన మతులాపురం రాజం అనే వృద్ధుల కేసుల్లో కొడుకులు, కూతుర్లు, కోడళ్ళను, అల్లుళ్లను, వారసులను విచారించారు. సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ వృద్ధ తల్లిదండ్రుల పక్షాన వాదనలు వినిపిస్తూ న్యాయం చేయాలని కోరారు. విచారణకు హాజరు కాని వారికి సైతం చట్ట పరమైన చర్యలకు ఆర్డీవో నోటీసులు జారీచేశారు. విచారణల్లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కాన్సిలియేషన్ అధికారులు పి. సీ. హన్మంత్ రెడ్డి, వెల్ముల ప్రకాష్ రావు, వృద్ధుల చట్టం సీనియర్ సహాయకురాలు పద్మజ పాల్గొన్నారు.

## ధర్మపురి, కోరుట్ల నియోజకవర్గాల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామకం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని ధర్మపురి కోరుట్ల నియోజకవర్గాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శుల నియామకాలుపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు చేపట్టినట్టు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య శనివారం తెలిపారు. ఈ సందర్భంగా గాజంగి నందయ్య మాట్లాడుతూధర్మపురి మండల అధ్యక్ష, కార్యదర్శులుగా చిలుముల లక్ష్మణ్ కాసారపు బాల గౌడ్, బుగ్గారం మండల అధ్యక్ష కార్యదర్శులు గా నగునూరి నరసాగౌడ్, బత్తుల తిరుపతి, ఎండపల్లి అధ్యక్ష కార్యదర్శులు గా గెళ్ళు శేఖర్, రాజేశం, గొల్లపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులుగా రాపల్లి గంగన్న, జల్లి అనిల్ యాదవ్, పెగడపల్లి మండల. అధ్యక్ష కార్యదర్శులు గా కడారి తిరుపతి, చాట్ల భాస్కర్ లను నియమించినట్లు తెలిపారు. అలాగే కోరుట్ల అధ్యక్షులుగా పన్నాల అంజయ్య, మల్లాపూర్ అధ్యక్షులుగా మాటొల్ల సమ్మయ్య, ఇబ్రహీంపట్నం అధ్యక్షులుగా గూడ శ్రీకాంత్, మెట్పల్లి అధ్యక్షులుగా జంగిటి రాజేందర్, కోరుట్ల పట్టణ అధ్యక్షులుగా తిరుమల గంగాధర్, మెట్పల్లి పట్టణ అధ్యక్షులుగా మహమ్మద్ రయిసు దీన్ లను నియమించినట్లు పేర్కొన్నారు

## నీట్ పేపర్ లీకేజీ నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

**పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా**

**ప్రధాని దిష్టిబొమ్మ దహనం**

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



ఇటీవల జరిగిన నీట్ పరీక్ష లీకేజ్ కావడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన ప్రజా ప్రతినిధులు అధికారులను వెంటనే అరెస్టు చేయాలని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా చేపట్టి, ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడం మంచిది కాదని నీట్ పేపర్ లీకేజీ కి పాల్పడిన ప్రజా ప్రతినిధులను అధికారం వెంటనే అరెస్టు చేయాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జగిత్యాల పట్టణ సమస్యలపై ఎల్ఈడి దృశ్య ప్రదర్శన

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

జగిత్యాల పట్టణ ప్రజాభివృద్ధి సేవా సంఘం అధ్యక్షులు సూరజ్ శివ శంకర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో పట్టణంలోని సమస్యలపై ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఎల్ఈడి టీవీ దృశ్య ప్రదర్శన నిర్వహించనున్నట్లు సూరజ్ శివ శంకర్ తెలిపారు. శనివారం పట్టణం లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ పట్టణంలో మున్సిపల్ స్థలాల ఆక్రమణ, యావరోడ్, పాత బస్టాండ్ అధ్వానంగా ఉండి ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుందనీ పాలకులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రజలందరికీ పట్టణ సమస్యలపై అవగాహన కల్పించాలని వారిని చైతన్య చేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహణ జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలందరూ పాల్గొని ఇట్టి దృశ్య ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశం లో పిల్లి బాలకృష్ణ ,వెంకటాద్రి అంజయ్య ప్రభాకర్ రాజలింగం రషీద్ లచ్చన్న లక్ష్మణ్ శ్రీనివాస్ రాజు కనకధార దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం బాధాకరం

## విశ్వబ్రాహ్మణ నాయకులు అందె మారుతి.

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు సంబంధించిన కార్పొరేషన్లు ఏర్పాటు చేసి.. శ్రమజీవులు అయినటువంటి విశ్వబ్రాహ్మణుల కమ్మరి, వడ్రంగి, కంచరి, శిల్పి, స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని,రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణులు ఈ రాష్ట్ర ప్రజలు కారా అని వారి యొక్క బాధలు ప్రభుత్వానికి అవసరం లేదా అని విశ్వబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతి బాపూజీ అన్నారు.పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ సంస్థల పుణ్యమా అని విశ్వబ్రాహ్మణులు రొక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో ఉన్నారని,ఎందరో విశ్వబ్రాహ్మణుల ఆకలి చావులు ఆత్మహత్యలకు బలవుతున్నారని ఈవిషయం ప్రభుత్వానికి తెలియదా అని పేర్కొన్నారు.ప్రతి నియోజకవర్గంలో దాదాపుగా



15000 మంది విశ్వబ్రాహ్మణ ఓటర్లు ఉన్నారని వీరిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని, అందులో భాగంగానే విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అందె మారుతి బాపూజీ డిమాండ్ చేశారు .లేని పక్షంలో రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణులు అందరూ పెద్ద ఎత్తున ఉద్యమిస్తారని హెచ్చరించారు.ఈసమావేశంలో సీనియర్ సిటిజన్స్ మెట్పల్లి డివిజన్ ఉపాధ్యక్షులు మదనపల్లి స్వామి వెంకటస్వామి, పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

# మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రైసుద్దీన్ నియామకం

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రైసుద్దీన్ నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నందయ్య చేతుల మీదుగా శనివారం నియామక పత్రాన్ని అందుకున్నారు ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్యలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ, కార్యకర్తలను సమన్వయం చేసుకొని పార్టీ బలోపేతానికి పని చేస్తామని రైసుద్దీన్ పేర్కొన్నారు.

# మెట్‌పల్లిలో లైవ్‌నెస్ వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యుల కోసం అమలు చేస్తున్న సెర్ప్ కోర్ బ్యాంకింగ్ సిస్టమ్ ద్వారా పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులకు సంబంధించిన లైవ్ నెస్ వెరిఫికేషన్ ప్రక్రియను మెట్‌పల్లి పట్టణంలో ప్రారంభించినట్లు మున్సిపల్ కమిషనర్ డి శ్రీనివాస్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వెరిఫికేషన్ ప్రక్రియ మే 16, నుండి జూన్ 10 వరకు కొనసాగనుంది. లబ్ధిదారులు తమ పరిధిలోని మీ సేవ కేంద్రాలను సందర్శించి, కుటుంబ రేషన్ కార్డు ఆధారంగా లైవ్‌నెస్ వెరిఫికేషన్ పూర్తి చేయించుకోవాలని సూచించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ప్రక్రియ ద్వారా నిజమైన లబ్ధిదారులను గుర్తించడం, పెన్షన్ పంపిణీలో పారదర్శకతను పెంపొందించడం లక్ష్యంగా ఉందన్నారు. సంబంధిత లబ్ధిదారులు నిర్ణీత గడువులోగా వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలని మెట్‌పల్లి శ్రీనివాస్ గౌడ్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# శని సింగణపూర్‌లో బీసీ నాయకుల ప్రత్యేక పూజలు

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:



శని అమావాస్య సందర్భంగా మహారాష్ట్రలోని శని శింగణాపూర్ దేవస్థానం లో మెట్ పల్లి ప్రాంతానికి చెందిన బీసీ నాయకులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర నాయకులు బొమ్మల శంకర్, గంగుల పండిత్, దొంతుల పవన్ కుమార్, బొమ్మల శివ, బొమ్మెన శ్యాం కుమార్ లక్కీ పాల్గొని శనిదేవునికి ప్రత్యేక అభిషేకాలు చేసి రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం షిరిడి వెళ్లారు. బీసీ నాయకులు నాయకులు మాట్లాడుతూ సమాజ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం తాము నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

# ప్రతి రైతుకు ఎల్లవేళలా అండగా ఉంటాం

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** రైతుల సమస్యల పరిష్కారానికి ములుగు జిల్లా పోలీస్ శాఖ అండగా నిలుస్తోంది. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ అన్నారు. గోవిందరావుపేట మండల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అలాగే పసరాలోని ధాన్యం కొనుగోలు వరి కొనుగోలు కేంద్రాలను అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రైతులు తమకు వాహనాల కొరత ఉందని, ధాన్యం తరలింపునకు ఇబ్బందిగా ఉందని విన్నవించారు. రైతుల వినతిపై వెంటనే స్పందించిన ఎస్పీ లారీ అసోసియేషన్ వారితో మాట్లాడి తగినన్ని లారీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు."ప్రతి రైతుకు ఎల్లవేళలా అండగా ఉంటాం" అని ఎస్పీ స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంలో ములుగు డిఎస్పీ రవీందర్, ఎస్సై ఇన్స్పెక్టర్ శంకర్ పాల్గొన్నారు. పస్రా సీఐ దయాకర్, పస్రా ఎస్సై తాజుద్దీన్ హాజరయ్యారు.

# మెట్ పల్లిలో బీజేపీ నేతల అరెస్ట్

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:



నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో ఈ నెల 18న జగిత్యాల జిల్లా కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం కోసం రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించనున్న "ధర్మదీక్ష" కార్యక్రమానికి అనుమతి కోరగా పోలీసులు పర్మిషన్ నిరాకరించారు. ఈ నేపథ్యంలో జగిత్యాలలో బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు సమాచారం అందడంతో మెట్ పల్లి పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా పలువురు బీజేపీ నాయకులను అరెస్ట్ చేశారు. అరెస్టు అయిన వారిలో బీజేపీ కౌన్సిలర్, మాజీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకేటి విజయ్, తల్లోజు భాస్కర్, ఎదులాపురం కుమార్, దండికే నరసయ్య, తాళ్లపల్లి సతీష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# పశువుల అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరించాలి

## ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్.



**మల్లంపల్లి, ప్రభాతవార్త:** ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ శనివారం మల్లంపల్లి వద్ద ఏర్పాటుచేసిన పోలీస్ చెక్ పోస్ట్ లను అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ములుగు జిల్లా నుండి ఎట్టి పరిస్థితుల్లో పశువుల అక్రమ రవాణా జరగకూడదని ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా పశువుల అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెక్ పోస్ట్ లలో విధులు నిర్వహించే సిబ్బంది షిఫ్ట్ ల వారీగా విధులు నిర్వహించాలని, ఎవరు కూడా విధులలో అలసత్వం వహించరాదని హెచ్చరించారు. పశువుల రవాణా చేసే వ్యక్తుల వద్ద సరైన పత్రాలు ఉన్నాయా లేదా నిశితంగా తనిఖీ చేయాలని సూచించారు. తనిఖీ చేసిన వాహనాలు వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు. చెక్పోస్ట్ విధుల్లో ఉన్న సిబ్బందికి తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆయా పోలీస్ స్టేషన్ అధికారుల ను ఆదేశించారు. ఈ తనిఖీలలో ములుగు డిఎస్పి రవీందర్, ఎస్సై ఇన్స్పెక్టర్ శంకర్, ములుగు సీఐ సురేష్ మరియు ములుగు పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ఉపేందర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

## కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలనో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెట్ పల్లి పట్టణ,మండల,ఇబ్రహీంపట్నం,మల్లాపూర్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు మొత్తం రూ.6,36,000/ల విలువగల 41 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శనివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీల కతీతంగా పొందే హక్కు ఉందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో కౌన్సిలర్ అంగడి పురుషోత్తం, బిఆర్ఎస్ నాయకులు జాజాల జగన్ రావు,ఎనగందుల శ్రీనివాస్ గౌడ్,ఒజ్జెల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సుతో ఆర్థిక వ్యవస్థ పురోగతి ప్రిన్సిపాల్ కె వెంకయ్య.

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :

కృత్రిమ మేధస్సు తో ఆర్థిక వ్యవస్థ పురోగతిని సాధిస్తుందని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.వేంకయ్య అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాల వేడుకల సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం రోజున కృత్రిమ మేధస్సు పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ..కృత్రిమ మేధస్సు ద్వారా ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిని సాధిస్తుందని, మూలధనం సహాయంతో యంత్రాలను ఉపయోగించడం వల్ల అధిక ఉత్పత్తిని సాధించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కో ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, దోస్తు కో ఆర్డినేటర్ ఏ.మనోజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



# 20న మెడికల్ షాపుల బంద్.

**ఖిఈఫార్మసీలఖి వల్ల ప్రజారోగ్యానికి ముప్పు.. చిన్న కెమిస్టల మనుగడ ప్రశ్నార్థకం తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపెల్లి శ్రీనివాస్**

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త**




ప్రజారోగ్య పరిరక్షణతో పాటు, కెమిస్టల భవిష్యత్తును కాపాడుకునేందుకు ఈనెల 20న నిర్వహించ తలపెట్టిన రాష్ట్రవ్యాప్త మెడికల్ షాపుల బంద్‌ను విజయవంతం చేయాలని తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్తపెల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అక్రమంగా కొనసాగుతున్న ఈఫార్మసీల (ఆన్‌లైన్ మందుల విక్రయాలు) ప్లాట్‌ఫామ్‌లు దేశ ప్రజారోగ్యానికి పెద్ద ముప్పుగా పరిణమించాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ ఫార్మసీలు నిబంధనల సడలింపులను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నాయని కొత్తపెల్లి శ్రీనివాస్ ఆరోపించారు. భౌతిక ధ్రువీకరణ (ఫిజికల్ వెరిఫికేషన్ ) లేకుండానే మందులు విక్రయించడం వల్ల, ఒకే ప్రిస్క్రిప్షన్‌ను వినియోగదారులు పలుమార్లు ఉపయోగించే ప్రమాదం పెరిగిందన్నారు. "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత నకిలీ ప్రిస్క్రిప్షన్ల ద్వారా యాంటీబయాటిక్స్, వ్యసనంగా మారే ప్రమాదకరమైన మందులు ఎలాంటి నియంత్రణ లేకుండా మార్కెట్లోకి అందుబాటులోకి వస్తున్నాయని దీంతో ప్రజల్లో ఖియాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ఖి (మందులకు లొంగని స్థితి) లాంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. పెద్ద కార్పొరేట్ సంస్థలు భారీ డిస్కౌంట్లు ఇస్తూ మార్కెట్ సమతుల్యతను దెబ్బతీస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఎన్పి పి ఏ (నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ), డీపీసీ ఓ (డ్రగ్స్ ప్రైస్ కంట్రోల్ ఆర్డర్) ఔషధాలపై లాభాల మార్జిన్లను స్పష్టంగా నిర్ణయించినప్పటికీ.. ఈఫార్మసీలు అక్రమంగా భారీ తగ్గింపులు ఇవ్వడం వల్ల చిన్న కెమిస్టలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న చిన్న మెడికల్ షాపుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, భవిష్యత్తులో ఇది ప్రజలకు అందుబాటులో ఉండే సాంప్రదాయ ఔషధ సరఫరా వ్యవస్థనే పూర్తిగా దెబ్బతీస్తుందని హెచ్చరించారు. కోవిడ్ సంక్షోభ సమయంలో (మార్చి 26, 2020న) జారీ చేసిన తాత్కాలిక నోటిఫికేషన్‌ను ఇప్పటికీ కొనసాగించడం సరైంది కాదని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ తాత్కాలిక సడలింపుల వల్ల అసలైన ఖిడ్రగ్ రూల్స్ 65ఖి లోని కఠిన నిబంధనలు బలహీనపడ్డాయని, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు ఈ లొసుగులను వాడుకుంటూ నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నాయని మండిపడ్డారు. కోవిడ్ సమయంలో ఇచ్చిన తాత్కాలిక జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని ఈఫార్మసీలకు ఊతమిస్తున్న జి ఎస్ ఆర్ 817 (ఈ )ఖి నోటిఫికేషన్‌ను తక్షణమే రద్దు చేయాలని డిస్కౌంట్లను అరికట్టి, మార్కెట్లో అందరికీ సమాన అవకాశాలు కల్పించే ఖిలెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ఖి విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 20న తెలంగాణవ్యాప్తంగా నిర్వహించే మెడికల్ షాపుల బంద్‌లో ఫార్మసీల యాజమాన్యాలు, ఫార్మాసిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అదే సమయంలో, బంద్ వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అత్యవసర ప్రాణ రక్షణ మందులు (ఎమర్జెన్సీ మెడిసిన్స్ ) నిరంతరం అందుబాటులో ఉండేలా కెమిస్టు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి రాజు, కోశాధికారి కృష్ణకుమార్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు రాము తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**ము స్తాబాద్ ప్రభాత వార్త:**



గోపాల్ పల్లె గ్రామానికి చెందిన భూక్యా అంజికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయినా 27500 వేల రూపాయల చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఈ కార్యక్రమములో భూక్యా గురుబాబు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తరలింపుపై రైతుల ధర్నా



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

వరి ధాన్యం తరలించడానికి వాహనాలు ఏర్పాటు చేయాలనీ మండలములోని అనంతారం గ్రామ రైతులు శనివారం రాస్తారోకో చేపట్టారు. కొనుగోలు కేంద్రం వద్ద రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. గత పది రోజుల నుండి లారీలు రాకపోవడముతో ధాన్యం తూకం నిలిచిపోయిందని వాపోయారు. రైతుల ఆందోళనలతో కాసేపు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్ ఐ లు సిరిసిల్ల అశోక్, గుగులోతు లక్ప తి రైతుల వద్దకు చేరుకొని వారితో మాట్లాడారు. పోలీసులు సమస్యను స్థానిక తహసీల్దార్ సురేష్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించడముతో ఏర్పాట్లు చేస్తామని హామీ ఇవ్వడముతో రైతులు నిరసనను విరమించారు.

## మత్తుపై ఉక్కుపాదం

**సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:**



జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల సరఫరా, వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు పోలీస్ బృందాలు నార్కోటిక్ జాగిలాల (స్నిఫర్ డాగ్స్) సహాయంతో సిరిసిల్ల, తంగళ్లపల్లి ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించాయి. స్థానిక కిరాణా దుకాణాలు, పాన్ షాప్‌లతో పాటు బస్టాండ్ పరిసరాలు, ఇతర రద్దీ ప్రాంతాల్లో ఈ తనిఖీలు ముమ్మరంగా సాగాయి. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ.. జిల్లాను గంజాయి రహితంగా మార్చేందుకు ప్రత్యేక దృష్టి సారించామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని, అలాగే మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై యువతకు, ప్రజలకు వినూత్న కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా వ్యక్తుల వద్ద, పాన్ షాప్‌లు, కిరాణా దుకాణాలు లేదా ఇతర ప్రాంతాల్లో ప్రభుత్వం నిషేధించిన గంజాయి, మత్తు పదార్థాలను నిల్వ ఉంచినా, విక్రయిస్తున్నట్లు అనుమానం వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు ప్రజలను కోరారు. డయల్ 100/112 కు కాల్ చేయవచ్చు లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో నేరుగా సమాచారం ఇవ్వవచ్చు. మత్తు పదార్థాల విక్రయాలపై కచ్చితమైన సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని పోలీసులు భరోసా ఇచ్చారు. ప్రజల పూర్తి సహకారంతోనే మత్తు పదార్థాల మహమ్మారిని సమర్థవంతంగా తరిమికొట్టగలమని, జిల్లా భద్రతా చర్యలు మరింత పటిష్టంగా కొనసాగుతాయని అధికారులు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు

## ఎన్పి డి సి ఎల్ మద్దతుకు సంతకాల సేకరణ



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

విద్యుత్ వినియోగదారుల నుంచి సిరిసిల్ల సెస్ విద్యుత్ సంస్థను రద్దు చేసి తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ కు అప్పగించిన సందర్భంగా విద్యుత్ వినియోగదారుల నుంచి సంతకాల సేకరణ జరిగుతున్నట్లు సామాజిక కార్యకర్త బెంద్రం తిరుపతి రెడ్డి తెలిపారు. మండలములోని అన్ని గ్రామాల్లో సంతకాల సేకరణ మొదలు పెట్టామన్నారు. ఆధునిక సాంకేతికతతో పారదర్శకమైన సేవలను కల్పిస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి కి దన్యవాదములు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. సంతకాల సేకరణ అనంతరం హైదరాబాద్ విద్యుత్ నియంత్రణ మండలి భాద్యులకు పంపడం జరుగుతుందని సూచించారు.

## పెట్రోల్,డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలి

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**



పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలనీ శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యములో పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశములో నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తయ్యే వరకు అందరూ ఊహించిన విధంగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచకుండా అపారు. ఎన్నికలు పూర్తి కాగానే చమురు ధరలను పెంచి మరోసారి అన్యాయము చేసిందని అన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు వెంటనే తగ్గించి బీజేపీ నేతలు ముక్కు నేలకు రాయలనీ మండిపడ్డారు. ఈ కార్యక్రమములో ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు గజ్జెలరాజు, జిల్లా ఉపాధ్యక్షులు కొండం రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండేళ్ళి శ్రీనివాస్, ఆరుట్ల మహేష్, శీల ప్రశాంత్, ఉచిది బాల్ రెడ్డి, తలారి నర్సయ్య, గురు బాబు, మామిండ్ల ఆంజనేయులు, తుపాకుల శ్రీనివాస్, సద్ది మధు, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం

**గంభీరావుపేట, ప్రభాతవార్త**



:ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారము గంభీరావుపేట మండల కేంద్రంలోని డిగ్రీ పీజీ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ వైద్యాధికారి అభిషేక్ ఆధ్వర్యంలో కళాశాల లోని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచిత ంగా మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా పిజి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయలక్ష్మి ఏఎన్ఎం విజయ ఆశా వర్కర్లు రాణి, సుజాత, లహరి లతోపాటు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

లారీ డ్రైవర్ పై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని కోరుతూ శనివారము గంభీరావుపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. డ్రైవర్ పై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పెద్దమ్మ స్టేజి నుండి పల్లపు రవి అనే డ్రైవర్ లారీ వరి ధాన్యం నింపుకొని మండల కేంద్రానికి వస్తుండగా మండల కేంద్రంలో కొందరు వ్యక్తులు విద్యుత్తు తీగలు తగులుతున్నాయని లారీ డ్రైవరు కరెంటు వైర్లు సరి చేస్తుండగా, కొందరు వ్యక్తులు అతనిపై దాడి చేశారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో లారీ యూనియన్ అధ్యక్షులు వల్లపు నరసయ్య. కూరాకుల ప్రభాకర్. నాయక స్వామి. బాలరాజు. రాజం, ప్రభాకర్, రాజిరెడ్డి, అశోక్, బాజిత్, రాజిరెడ్డి లతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు

## తండ్రి మృతితో విషాదంలో విద్యార్థి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండల కేంద్రానికి చెందిన సాత్విక్ అనే విద్యార్థి తండ్రి నాగరాజు గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. విషయం తెలుసుకున్న అదే పాఠశాలకు చెందిన తోటి విద్యార్థులు ఎం డి సిరాజ్, వరుణ్ లు సాత్విక్ ను శనివారం పరామర్శించారు. సాటి విద్యార్థికి ధైర్యం చెప్పి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఇలాంటి కష్టసమయంలో ధైర్యంగా ఉండాలి, చదువులో ముందుకు సాగాలని అంటూ తోటి విద్యార్థులు ప్రోత్సహించారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

## తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలనీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు శనివారం హైదరాబాద్ నుండి శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు మరియు జిల్లా కలెక్టర్ ర్లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జగిత్యాల ఐడీఓసీ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, రివిజన్ శాతం పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బూత్ లెవల్ ఆఫీసర్లను పూర్తి స్థాయిలో నియమించుకోవాలని, జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అలాగే డివిజనల్ స్థాయిలో ఆర్డీవోల ఆధ్వర్యంలో కూడా రాజకీయ పార్టీలతో సమావేశాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.మ్యాపింగ్ ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి ఇంటి నుండి ఖచ్చితమైన వివరాలు సేకరించాలని, తప్పు ఎంట్రీలు మరియు తప్పు లింకింగ్‌లు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 100 శాతం పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ ప్రక్రియను పారదర్శకంగా మరియు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.బూత్ లెవల్ ఆఫీసర్లు తప్పనిసరిగా ఫీల్డ్ విజిట్‌లు నిర్వహిస్తూ ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల వివరాలను ధృవీకరించాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ బూత్ లెవల్ ఏజెంట్లను వెంటనే నియమించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ క్లెయిమ్స్‌ను జూన్ 6 లోగా పూర్తి చేయాలని పేర్కొన్నారు.ప్రతి ఓటరు పేరు సరైన పోలింగ్ స్టేషన్‌కు మ్యాప్ కావడం ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమని, అధికారులు పూర్తి బాధ్యతతో పని చేయాలని తెలిపారు. బీఎల్ఓలు సర్వేలకు వెళ్లేటప్పుడు ఐడీ కార్డులు తప్పనిసరిగా ధరించాలని ఆదేశించారు.తెలంగాణ రాష్ట్రంలో జూన్ 15 నుండి 24 వరకు ప్రిపరేషన్, ట్రైనింగ్ మరియు ప్రింటింగ్ కార్యక్రమాలు నిర్వహించబడతాయని, జూన్ 25 నుండి జూలై 14 వరకు హౌస్ టు హౌస్ సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 100 శాతం పూర్తయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తూనే ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి ఓటరు వివరాలు ఖచ్చితంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి ఇంటి నుండి సరైన మరియు నిర్దిష్టమైన వివరాలు సేకరించి ప్రతి ఓటరు సరైన పోలింగ్ కేంద్రానికి మ్యాప్ అయ్యేలా అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత, జగిత్యాల, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహ రావు, తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

## దావ వసంత సురేష్

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ చల్గల్ గ్రామంలోని మార్కెట్ యార్డ్‌లో రైతులు ఆరబోసిన వడ్ల కుప్పలను శనివారం రోజున జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ,రైతులు మార్కెట్ యార్డ్‌కు ధాన్యం తెచ్చి దాదాపు నెల రోజులు గడుస్తున్నా కొనుగోళ్లు సాగకపోవడం విచారకరమన్నారు.ఈ సంవత్సరం వాతావరణ శాఖ అంచనా ప్రకారం రుతుపవనాలు ముందుగానే వచ్చే అవకాశం ఉన్నందున, ఎలాంటి జాప్యం లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను డిమాండ్ చేశారు.కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు, లారీల కొరత తీవ్రంగా ఉందని రైతులు వాపోతున్నారని,జిల్లా యంత్రాంగం అధికారులు తక్షణమే స్పందించి ఒక ప్రణాళికాబద్ధంగా కొనుగోళ్లు సజావుగా సాగేలా చూడాలని కోరారు.అకాల వర్షాలు వస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని,తక్షణమే ధాన్యం సేకరించాలని అన్నారు.ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా,అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసిన ఘనత రైతు నాయకుడు కేసీఆర్‌కే దక్కుతుందని గుర్తుచేశారు.గత ప్రభుత్వంలో కొనుగోళ్లు ఏ విధంగా వేగంగా జరిగాయో,ఇప్పుడు కూడా అదే విధంగా సాగాలని స్పష్టం చేశారు. కేసీఆర్ 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చి,కాళేశ్వరం లాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు నిర్మించడం వల్లే తెలంగాణలో భూమికి భారమయ్యేంత పంట పండిందని,అన్నదాతల నీటి,కరెంటు కష్టాలను తీర్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్ రావు,శీలం ప్రవీణ్,ఎల్లా రాజన్న,ముత్యం రమేష్,వెంకటేష్, యోహన్,కిషోర్,స్థానిక రైతులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్,కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలు అర్థరహితం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



తెలంగాణలో కాంగ్రెస్ అంటేనే రెడ్డిల పార్టీ అని బిఆర్ఎస్ అంటే దొరల పార్టీ అని బిజెపి అంటే బిసిల బడుగు బలహీన తాడిత పీడిత వర్గాల పార్టీ అని బిజెపి పార్టీ నుండి రెండుసార్లు ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్ కుమార్ పై బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అవాకులు చావాకులు పేల్చుతున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మ్రిపెల్లి సత్యమ్ ఒక ప్రకటనలో విమర్శించారు. ఒకపక్క కేంద్ర మంత్రి బండి సంజయ్ తప్పు ఎవరు చేసిన తప్పేనని తన కొడుకు దోషిగా తేలితే శిక్షకు అర్హుడని బాహాటంగా చెబుతుంటే బండి సంజయ్ కుమార్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కొడుకు రాఘవ రామకృష్ణ అనే వ్యక్తికి ఫోన్ చేసి మీకు పని కావాలంటే నీ భార్యను నా పక్కలోకి పంపాలని ఆదేశాలు జారీచేస్తే రామకృష్ణ అనే వ్యక్తి జీర్ణించుకోలేక సోషల్ మీడియాలో లైవ్ లో ఆత్మహత్య చేసుకుంటే బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎందుకు ఖండించలేదని వనమా వెంకటేశ్వరరావును పార్టీ నుండి ఎందుకు సస్పెండ్ చేయలేదని ప్రశ్నించారు. కేటీఆర్ నియోజకవర్గంలోని ఒక సర్పంచ్ భర్త రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తన ఇంట్లో అద్దెకు ఉంటున్న ఎనిమిదేళ్ల గిరిజన బాలికపై అత్యాచారం చేసినప్పుడు కేటీఆర్ ఎందుకు స్పందించలేదని అన్నారు.కేటీఆర్ ఐటి శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఇంటర్మీడియట్ విద్యార్థుల పేపర్ల మూల్యాంకనం చేసే బాధ్యత డాల్ఫిన్ అనే సంస్థకు అప్పజెప్పితే ఆ సంస్థ చేసిన తప్పులకు 29 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు బలి అయితే ఆనాడు కేటీఆర్ ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ పబ్లిక్ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ ని చీరపట్టి లాగినప్పుడు ఆ కలెక్టర్ ముఖ్య మంత్రికి ఫిర్యాదు చేస్తే కలెక్టర్ నీ బదిలీ చేసి చేతులు దులుపుకున్న ఘనత బిఆర్ఎస్ పార్టీదేనని అన్నారు. అప్పటి మరో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఒక ప్రభుత్వ కార్యక్రమంలో ఒక మహిళ ఎంపీడీవోను ద్వంద్వార్థాలు వచ్చే విధంగా అక్కడ బాగానే ఊపినావు కానీ ఇక్కడ ఊపడం లేదని ప్రశ్నించి ఆ అధికారిని అవమానించినప్పుడు బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల నోళ్ళల్లో బెల్లం పెట్టుకున్నారా అని ప్రశ్నిం చారు .వరంగల్ ఎమ్మెల్యే మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని నవ్య అనే ఒక మహిళా సర్పంచ్ రోడ్డుమీదికి వచ్చి తన ఆవేదనను వ్యక్తం చేస్తే బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఎందుకు స్పందించ లేదని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయిస్తే బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు నానా యాగి చేస్తున్నా యని ముందస్తు బెయిల్ కు వెళ్లడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని తెలుసుకోవాలని అన్నారు.




# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

## కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపులో అలసత్వం వహించరాదులి..

## ధాన్యం తో వచ్చిన లారీలను మిల్లుల వద్ద 24 గంటల్లో అన్లోడ్ చేసి పంపించాలి

## అదనపు డాక్టర్ బి ఎస్ లత

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత అధికారులను ఆదేశించారు. శనివారం రోజున జిల్లా కలెక్టరేట్ నుండి మండల తహసీల్దార్ల, ఎస్ హెచ్ ఓ లు, ఎంపిడివోలు, ఎ పి ఎం లు, ప్యాక్స్ సి ఇ ఓ, సి ఓ లతో గూగుల్ మీట్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత పాల్గొన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పురోగతి, ధాన్యం నిల్వలు, రవాణా, హమాలీలు, గన్నీ బ్యాగుల సరఫరా తదితర అంశాలపై అధికారులను సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తున్న ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కొనుగోలు చేయాలని సూచించారు. కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్స్, నీడ, టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం లిఫ్టింగ్ ప్రక్రియను వేగవంతం చేసి గోదాములకు వెంటనే తరలించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ యాజమాన్యాలు సమన్వయంతో పని చేసి కొనుగోళ్లు విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు.ప్రతి రోజు కొనుగోలు వివరాలను క్రమం తప్పకుండా నమోదు చేసి నివేదికలు సమర్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద పారదర్శకత పాటించాలని సూచించారు.మిల్లర్లు ధాన్యంతో వచ్చిన లారీలను 24 గంటల్లోగా అన్లోడ్ చేసుకొని వెనువెంటనే పంపించాలని అన్నారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఏదైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి వెంటనే తీసుకురావాలని అన్నారు. వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

## మిల్లుల వద్ద లారీల నిల్వకు తావులేదు :

## అదనపు కలెక్టర్ లత

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ లత ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమీక్షి ంచి నిర్వహకులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని నిర్వహకులను ఆదేశించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే కొనుగోలు చేసి, రవాణా ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. మిల్లుల వద్ద ధాన్యం లారీలను నిలిపివేయకుండా వెంటనే అన్‌లోడ్ చేసి సంబంధిత కేంద్రాలకు పంపించాలని స్పష్టం చేశారు. ధాన్యం రవాణా, అన్‌లోడింగ్‌లో జాప్యం జరగకుండా అధికారులు నిరంతం ౦ పర్యవేక్షి ంచాలని అదనపు కలెక్టర్ లత ఆదేశించ ారు. వారి వెంట తహసీల్దార్ నరేష్, ఆర్ ఐ రాజారాం, సంబందిత అధికారులు, కొనుగోలు కేంద్రాల సిబ్బంది, మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

## బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యదర్శిగా అడిచెర్ల రాజు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా కరీంనగర్ జిల్లాకు చెందిన అడిచెర్ల రాజు నియమితులయ్యారనీ ఒక ప్రకటనలో శనివారం పేర్కొన్నారు. ఈ మేరకు బిజెపి తెలంగాణ రాష్ట్ర పార్టీ



నియామకపు ఉత్తర్వుల ప్రకటన విడుదల చేసింది. ఓబిసి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన అడిచెర్ల రాజు మాట్లాడుతూ తన పై నమ్మకంతో ఓబీసీ మోర్చా రాష్ట్ర కమిటీలో రాష్ట్ర కార్యదర్శి ఆఫీస్ బేరర్ గా అవకాశం కల్పించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ , రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి లతోపాటు నా నియామకానికి సహకరించిన కరీంనగర్ జిల్లా, రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నాయకులకు,మిత్రులు శ్రేయోభిలాషులు,కార్యకర్తలకు రాజు ధన్యవాదాలు తెలియజేశారు

## డెంగ్యూపై అవగాహన కలిగి ఉండాలి

**కరీంనగర్ హెల్త్,ప్రభాతవార్త:**

డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా ఉండేందుకు ప్రజలు విస్తృతమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్



వెంకటరమణ పిలుపునిచ్చారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా డెంగ్యూ వ్యాధి నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఏర్పాటుచేసిన ర్యాలీని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూడడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం అత్యంత అవసరమని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిటీసీఓ డాక్టర్ రవీందర్ రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రాజగోపాల్, శ్రీనివాస్, పరిపాలన అధికారి రాజగోపాల్, హెచ్ఇఓ లు శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ కైక, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, ప్యారామెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా పోలీస్ క్రీడా పోటీల్లో ఏఎస్సై 'పల్లి ఉమారాణి'కి కాంస్య పతకం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో నిర్వహించిన అఖిల భారత పోలీస్ క్రీడా పోటీల్లో కరీంనగర్ సీసీఎస్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఉమెన్ ఏఎస్సై పల్లి. ఉమారాణి అద్భుత ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించారు.ఈ నెల 09నుండి 13 వరకు లక్నోలో జరిగిన ఈ జాతీయ స్థాయి పోటీలలో, ఉమారాణి టేబుల్ టెన్నిస్ ఉమెన్ డబుల్స్ 50 ఏళ్ళ వయసు విభాగంలో తెలంగాణ పోలీస్ శాఖ తరపున ప్రాతినిధ్యం వహించి, కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు, రాష్ట్ర పోలీస్ శాఖకు ఆమె మంచి పేరు తీసుకువచ్చారు.పోటీలు ముగించుకొని కరీంనగరానికి చేరుకున్న ఏఎస్సై పల్లి ఉమారాణి శనివారం సీపీ గౌష్ ఆలంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె సాధించిన కాంస్య పతకాన్ని, సర్టిఫికేట్‌ను సీపీకి చూపించారు.

ఉమారాణి ప్రతిభను సీపీ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు. 50 ఏళ్ల వయసులోనూ విధి నిర్వహణతో పాటు క్రీడల్లో ఈ స్థాయి ప్రతిభ కనబరచడం ఎందరికో స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు.



## కొనసాగుతున్న జనగణ

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**

జన గణన ప్రక్రియలో ఎలాంటి లోటు పాట్లు జరగకుండా ఖచ్చితమైన వివరాలను నమోదు చేయాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలో కొనసాగుతున్న తొలి దశ జన గణన ప్రక్రియలో భాగంగా శనివారం పలు డివిజన్ల పరిదిలో పర్యటించారు.



నగరంలోని రాంనగర్,శ్రీహరినగర్ తదితర ప్రాంతాల్లో పలు హౌజ్ లిస్ట్ బ్లాక్ లను తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ జన గణనలో చేపట్టిన హౌజ్ లిస్ట్ బ్లాక్స్ మ్యాపింగ్, సిఎన్ హౌజ్ నెంబరింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జనాభా లెక్కింపులో పొరపాట్లు జరగకుండా చర్యలు తీస్కోని ప్రతి నివాస గృహాన్ని సర్వే చేసి ఖచ్చితమైన వివరాలను ఎన్యూమరేటర్లు సేకరించాలని ఆదేశించారు. జన గణన ప్రక్రియ విధుల్లో అలసత్వం ప్రదర్శించ కుండా ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన 2027 జనాభా లెక్కింపులో ప్రజలు భాగస్వాములు కావాలని వివరాల నమోదు కొసం వచ్చిన ఎన్యూమరేటర్లు,సూపర్ వైజర్లకు సహాకరించి... సరైన వివరాలను అందించాలని కోరారు. నగర అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు జన గణన సర్వే చాలా ప్రధానం అన్నారు. ఎన్యూమరేటర్లు సూపర్ వైజర్లు హౌజ్ లిస్ట్ బ్లాక్స్ వారిగా ప్రతి ఇంటిని సందర్శించి నెంబరింగ్ చేయడంతో పాటు మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. సేకరించే వివరాల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు జన గణన ప్రక్రియ వేగవంతం ముగిసేలా సహాకరించాలని విజ్ఞప్తి చేశారు. జన గణన ప్రక్రియ నగర అభివృద్ధి ఎంతో ముఖ్యమని, ప్రజలు ఈ ప్రక్రియకు సహాకరించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## యూనివర్సిటీలో క్రీడా పోటీలు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**

ప్రజా పాలనప్రగతి ప్రణాలిక, విద్యా వారోత్సవాల సందర్భంగా, కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్‌లో



బోధన,బోధనేతర సిబ్బందికి క్రీడలు,ఆటలు నిర్వహించినట్లు శనివారం ఒక ప్రకటనలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సతీష్ కుమార్ పేర్కొన్నారు.క్రీడలు,ఆటలు అందరిని ఉత్తేజపరుస్తాయన్నారు.కోఆర్డినేటర్ డా.ఎస్. రామకాంత్,సీఓఈ డా సురేష్ కుమార్, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా. నజీముద్దీన్ మున్వర్, ఫ్యాకల్టీ డా. రవికుమార్, డా. రమేష్ రెడ్డి, నరసింహ చారి, డా. లక్ష్మీ మ్మనారాయణ, పి.డి. విజయకుమార్, బోధనేతర సిబ్బంది చంద్రశేఖర్ రెడ్డి, ఫసియుద్దీన్, సాజిద్, గంగా చారి, సంధ్య, రాజిత, రాజేశ్వరి, స్వప్న, కాంతారావు, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు హె చ్ పీ వీ వ్యాక్సిన్ పై అవగాహన...

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 13 సంవత్సరాల నిండిన బాలికలకు కొత్తపెల్లి గ్రామంలో హెచ్ పీవి వ్యాక్సిన్ వేయడం జరిగిందని డాక్టర్ జువేరియా తెలిపారు.. హెచ్ పీవీ గురించి అవగాహన తోపాటుగా ఫ్యూచర్లో సర్వైకల్ క్యాన్సర్ రాకుండా ఈ వ్యాక్సిన్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోదారి శోభా రాణి, ఏ ఎన్ యం , మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## వైభవంగా రావుల రమేష్ జన్మదిన వేడుకలు...

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు పొన్నం అనిల్, ల్యాగాల వీరారెడ్డి



ఆధ్వర్యంలో వైభవంగా బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల రమేష్ జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు.అనంతరం శుభకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల లోని వివిధ గ్రామాల సర్పంచ్ లు ఎలుక ఆంజనేయులు, తాట్ల తిరుపతి, గాండ్ల శ్రీనివాస్, ఆవుదుర్తి రాంకిషన్,దుర్గం శ్రీనివాస్,గుజ్జుల ప్రణీత్ రెడ్డి,మామిడి సతీష్, కనకం కొమురయ్య, మల్లెత్తుల.అంజయ్య, ఉపసర్పంచ్ దేవేందర్, నూనె సురేష్, ముంజ రమేష్ జేజేల వెంకటేశ్వర్లు. ఏ దిలాపురం సత్యనారాయణ..కాల్వ శ్రీనివాస్ కనపర్తి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## పోచంపల్లి మోడల్ స్కూల్ విద్యార్థినికి నగదు పురస్కారం

**మానకొండూర్, ప్రభాతవార్త :**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యావారోత్సవాలలో భాగంగా శనివారం హైదరాబాద్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో మానకొండూర్ పోచంపల్లి




మోడల్ స్కూల్ విద్యార్థిని పిల్లి అంజలి ఇంటర్ ద్వితీయ సంవత్సరం సీఈసి లో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన సందర్భంగా ప్రభుత్వ సలహాదారు కేశవ రావు, విద్య శాఖ కార్య దర్శి యోగితా రానా, విద్య శాఖ కమీషనర్ నవీన్ నీకోలాస్ ,ఉన్నత విద్య, సాంకేతిక విద్య కమిషనర్ దేవసేన ,మోడల్ స్కూల్ అడిషనల్ డైరెకర్ శ్రీనివాస్ చారీ చేతుల మీదుగా రూ.25 వేలు నగదు పురస్కారం అందుకుంది. ఈ సందర్భంగా విద్యార్థినిని ప్రిన్సిపాల్ పద్మశ్రీ ఉపాధ్యాయ బృందం అభినందించారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ డైరెక్టర్ (కోఆర్డినేషన్) లింగయ్య, డైరెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

## సెన్సార్ బోర్డు మెంబర్ రాపాక ప్రవీణ్ కు ఘన సన్మానం

**మానకొండూర్, ప్రభాత వార్త:**

మండలంలోని లక్షీ మ్మపూర్ గ్రామ ఉపసర్పంచ్ రాపాక ప్రవీణ్ ఇటీవల కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ గా నియమితులైన సందర్భంగా శనివారం బిజెపి నాయకులు ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్ష మ్మణాచారి, బిజెపి నాయకులు నందగిరి బలరాం, ఆరేపల్లి సునంద్ కుమార్, బొల్లం రవి, మ్నల్ల అనిల్ పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు పెంచాలి..

### సి.ఐ.టి.యు జిల్లా సహాయ కార్యదర్శి

**జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ కార్మికుల గ్రామ కమిటీ సమావేశం అంబాల సదయ్య అధ్యక్షతన జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల శంకర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో గ్రామాలను శుభ్రం చేస్తున్న పంచాయతీ కార్మికులకు గత 8 సంవత్సరాలుగా ఒకే జీతంపై ప్రభుత్వాలు పని చేయించుకుంటూ శ్రమదోపిడి గురిచేస్తున్నాయని, 2018లో సమ్మె చేసి సాధించుకున్న జీవో నెంబర్ 51 ద్వారా 8500 వేతనం ప్రభుత్వం అమలు చేస్తుందని ఇప్పటికి



8 సంవత్సరాలు కావస్తుందని, ఎనిమిది సంవత్సరాల కాలంలో కుటుంబ అవసరాలు, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, వాటికి అనుగుణంగా పంచాయతీ కార్మికుల జీతాలు పెంచకపోవడం ప్రభుత్వాలు శ్రమ దోపిడీ చేస్తున్నట్లేనని ఆరోపించారు. 2023లో 33 రోజులపాటు సమ్మె సందర్భంగా, కాంగ్రెస్ నాయకులు మేము అధికారంలోకి వస్తే పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తూ, ఉద్యోగ భద్రత కల్పిస్తామని సమ్మె టెన్ట్ శిబిరాల వద్దకు వచ్చి హామీలు ఇచ్చారని అదే విధంగా ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పొందపరచిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా కార్మికులకు వేతనాలు పెంచుట సంఘటన ఉంచితే, ఇచ్చే వేతనం కూడా ప్రతి నెల ఇవ్వకుండా రెండు నెలలకు ఒకసారి, మూడు నెలలకు ఒకసారి చెల్లిస్తుందని, దీని వలన కార్మికులు మానసికంగా ఆర్థికంగా, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతినెల ప్రభుత్వమే ప్రత్యేక గ్రాండ్ ద్వారా కార్మికుల అకౌంట్లో పదో తేదీలకు వేతనాలు చెల్లించాలని, మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, అలాగే కార్మికులందరి రెండో పి ఆర్ సి ప్రజలకు తీసుకొచ్చి 60 నెంబర్ జీవో ప్రకారం, స్థానిక సంస్థల నుండి మున్సిపల్ లో చెల్లిస్తున్నటువంటి బేసిక్ వేతనం 16500 చెల్లించాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షుడు ఎండిగా రవీందర్రావు, మ్యాక మల్ల రాము, అప్పల ప్రవీణ్, మోహన్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి,మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుల కమిటీ వేసిన సందర్భంగా శనివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సెక్రెటరీ జనరల్ ఎక్కేటి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జమ్మికుంట పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు మంత్రి పొన్నం ప్రభాకర్,చైర్మన్ కేశవరావు,ప్రొఫెసర్ కోదండరామ్, ఎమ్మెల్సీ విప్ దయాకర్, మాజీ ఎమ్మెల్సీ రాములే నాయక్, మోతే శోభన్ రెడ్డి ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎక్కేటి సంజీవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి 679జీవో ఇవ్వడంపట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. టఫ్ ఆధ్వర్యంలో 9 సంవత్సరాల పోరాటాల ఫలితమే ఈ కమిటీ యొక్క ఫలితం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం పట్టణ అధ్యక్షుడు మద్దూరి శంకరయ్య,నియోజకవర్గ కన్వీనియర్ ఆరే రమేష్ రెడ్డి, జమ్మికుంట మండల పట్టణ ఉపాధ్యక్షుడు రామ్ రాజబాబు, జమ్మికుంట ప్రధాన కార్యదర్శి పాతకాల ఓదెలు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్ర భూమి రెడ్డి, మోతే స్వామి,రచ్చ గణేష్, బిట్ల రమేష్, కొంగరి రవీందర్, మోతే స్వామి, పెరమాల్ల సుదర్శన్ గౌడ్, ఏబూసి ఓదెలు,ఒజ్జా తిరుపతి, బండారి సమ్మయ్య,బిట్ల శ్రీనివాస్, ఇమ్మడి రాజు, రేణిగుంట రజిని కుమార్, పుట్టరాజు తదితరులు పాల్గొన్నారు.



## మృతి చెందిన సలీం కుటుంబాన్ని పరామర్శించిన డిసిసి మైనారిటీ విభాగం చైర్మన్ ఎండి తాజుద్దీన్...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ధర్మారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మొహమ్మద్ సలీం ఈ నెల నాలుగో తేదీన రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ ఈ నెల పద్నాలుగు తేదీన తుదిశ్వాస



విడిచాడు.కాగా శనివారం కరీంనగర్ డిసిసి మైనారిటీ విభాగం చైర్మన్ మొహమ్మద్ తాజుద్దీన్ సలీం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సలీం కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతతో కూడిన కార్యకర్త అని పార్టీ కష్టకాలంలో సైతం పార్టీ పక్షాన నిలబడిన సందర్భాలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మొహమ్మద్ కలీమొద్దీన్, మొహమ్మద్ అజీమ్, లాయఖ్ ఖాద్రీ, సలీం పాష తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు వంగపల్లి రైతువేదికలో అవగాహన సదస్సు

**కమలాపూర్: ప్రభాత వార్త**

.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల వరంగల్ వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని శనివారం కమలాపూర్ మండలం వంగపల్లి రైతువేదికలో విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ కళాశాల ఉద్యానవన విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఇ.రాంబాబు రైతులకు సాగులో మెళకువలు వివరించారు. తక్కువ యూరియా వాడకంతో ఖర్చు తగ్గడంతో పాటు భూసారం కాపాడుకోవచ్చని సూచించారు. పంట మార్పిడి ద్వారా చీడపీడల ఉధృతి తగ్గి అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. నీటిని పొదుపుగా వాడుకునే బిందు, తుంపర సేద్యం వంటి సమర్థవంతమైన నీటి యాజమాన్య పద్ధతులను పాటించాలన్నారు. పచ్చిరొట్ట ఎరువులు, జీవన ఎరువుల వాడకంతో భూసారాన్ని పెంచుకోవాలని, సేంద్రియ వ్యవసాయంతో నాణ్యమైన దిగుబడులతో పాటు మంచి ధర పొందవచ్చని వివరించారు. రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా చౌడు భూముల



పునరుద్ధరణకు జిప్సం వాడకం, సేంద్రియ ఎరువుల వినియోగం వంటి యాజమాన్య పద్ధతులను సూచించారు.వెటర్నరీ విభాగం టీచింగ్ అసోసియేట్ డాక్టర్ వి.పావని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పశువుల పాకల నిర్మాణానికి అందిస్తున్న సబ్సిడీ పథకాల వివరాలు తెలిపారు. వర్షాకాలంలో పశువులకు సోకే గాలికుంటు వ్యాధి నివారణకు ముందస్తు టీకాలు వేయించడం, పరిసరాల పరిశుభ్రత పాటించడం వంటి జాగ్రత్తలు వివరించారు.వ్యవసాయ విస్తరణ అధికారి జయప్రకాష్ రెడ్డి రైతులకు క్రాప్ బుకింగ్, ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఆవశ్యకతను వివరించారు. ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలంటే ప్రతి సీజన్‌లో పంట వివరాలు నమోదు తప్పనిసరి అని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థినులు జై.సంధ్య, టి.వైష్ణవిలు, గ్రామ రైతులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శాస్త్రవేత్తలు నేరుగా రైతుల క్షేత్రాల వద్దకు వచ్చి సందేహాలు నివృత్తి చేయడంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## పూర్వ విద్యార్థి సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల ను సన్మానించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ రమేష్...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమలవెంకటేశ్ లను గురువారం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల



ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ ఘనంగా సన్మానించారు.జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ రమేశ్ జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం సన్మాన సభ ఏర్పాటు చేసి కళాశాల పూర్వ విద్యార్థి అయిన మడిపల్లి గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల వెంకటేష్ ను శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. గ్రామ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఈ సందర్భంగా వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వ్యవసాయం పై అవగాహన.

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలము లో నీ వల్భాపూర్ రైతు వేదికలో రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమములో భాగంగ శనివారం రైతులకు వ్యవసాయ పంటలపై వ్యవసాయక పరిశోధన స్టేషన్ శాస్త్ర వేత్త మధుకర్ అవగాహన కల్పించారు.శాస్త్రవేత్త వరి పంట లలో రకాలు, వరి పంటలో పచ్చి రొట్టె ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి గణేష్, గ్రామ సర్పంచ్లు అందే శ్రీమతి, చొప్పరి సారమ్మ,ఉప సర్పంచులు ఫోరం అధ్యక్షుడు నామని విజేందర్,విస్తరణాధికారి సంగీత తో పాటు రైతులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుడు జవ్వాజి కుమార్ ను పరామర్శించిన ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు...

**ఇల్లందుకుంట, ప్రభాతవార్త:**

హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు కుమార్ తండ్రి ఇటీవల పరమాపదించగా శనివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్, జిల్లా నాయకత్వం కుమార్ స్వగృహంలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఓరుగంటి ఆనంద్ మాట్లాడుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారు ఈ బాధ నుండి త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ కరీంనగర్ జిల్లా చైర్మన్ కుమారస్వామి పొట్టల,మల్లేశం కనకం, విద్యాసాగర్, ఆవుల తిరుపతి, మాజీ సర్పంచ్ కంది దిలీప్ రెడ్డి, రాజు, కోడెం రాజు, రాపర్తి అఖిల్, భువనగిరి ప్రభాకర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# పారదర్శకంగా, నిష్పాక్షికంగా ఎస్.ఐ.ఆర్ నిర్వహించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పారదర్శకంగా, నిష్పాక్షికంగా ఎసఐఆర్ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎసఐఆర్ కార్యక్రమం, మ్యాపింగ్ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూలి జిల్లా ఎన్నికల అధికారులు తమ బృందాలను సమన్వయం చేసుకుని మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఎసఐఆర్ షెడ్యూల్ ప్రకారం జూన్ 15 నుండి 24 వరకు సన్నాహక చర్యలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కాలంలో బీఎల్వోలు, ఎన్నికల సిబ్బందికి ఎసఐఆర్పై పూర్తి స్థాయి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. జూన్ 24 నుండి జూలై 25 వరకు



బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, కొత్త క్లెయిమ్‌లు, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించాలని, ఎటువంటి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ జరుగుతుందని, సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు




జాబితాను అక్టోబర్ 1న ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా వీఏపీ, వీవీఏపీ ఓటర్ల పేర్ల మ్యాపింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రముఖుల పేర్లు మిస్ అయ్యాయనే వార్తలు రాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగుల పేర్లు కూడా తప్పనిసరిగా మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో గంగయ్య, మంథని తహసిల్దార్ ఆరిఫోద్దీన్, సంబంధిత శాఖల అధికారులు , తదితరులు,పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో గంగయ్య, మంథని తహసిల్దార్ ఆరిఫోద్దీన్, సంబంధిత శాఖల అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# 48 ఎకరాల ప్రభుత్వ భూమి తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి..

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ధర్మారం మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులోని సర్వే నెం. 273లో ప్రభుత్వ భూములపై జరిగిన అక్రమ ఆక్రమణలు, చట్టవిరుద్ధ రికార్డు నమోదులపై విచారణ చేపట్టి ప్రభుత్వం తగు చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వే నెం. 273లో మొత్తం 130.00 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా, అందులో దాదాపు 59.00 ఎకరాలు కాస్తులో ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. అందులో సుమారు 48.00 ఎకరాల భూమిని 23 మంది రైతులు అసైన్మెంట్ కమిటీ ఆమోదం లేకుండానే రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయించుకుని మొఖాపై సాగు చేస్తున్నట్లు విచారణలో తేలినట్లు పేర్కొన్నారు.



ఈ నేపథ్యంలో ల్చిల్ట జుల్ఞతీశ్ఞ్రష్టఎవల్మ్ర త్ఞ్రి, 1905 ప్రకారం సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి విచారణ నిర్వహించిన అనంతరం, రికార్డులను సమగ్రంగా పరిశీలించి వారు పొందిన పట్టాదారు హక్కులు చెల్లవని నిర్ధారించినట్లు తెలిపారు. తదనంతరం తహశీల్దార్, ధర్మారం ఆధ్వర్యంలో సుమారు 48.00 ఎకరాల ప్రభుత్వ భూమిని గట్లు చదును చేసి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ భూమి ఆక్రమణ చట్టరీత్యా శిక్షార్హమని హెచ్చరిస్తూ హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఎవరైనా ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించి ఉన్నా, చట్టవిరుద్ధంగా రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయించుకుని ఉన్నా, స్వచ్ఛందంగా సంబంధిత తహశీల్దార్ల ద్వారా ప్రభుత్వానికి అప్పగించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. లేనిపక్షంలో గుర్తించిన వెంటనే అక్రమ పట్టాలను రద్దు చేసి భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడంతో పాటు సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన, క్రిమినల్ చర్యలు కూడా తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హెచ్చరించారు.

# బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కందుల

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కందుల సంధ్యారాణి నియామకం అయ్యారు. ఆమె నియామకం కావడం పట్ల పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి క్రమంగా ఎదుగుతూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించిన ఆమెకు ఈ పదవి రావడం కష్టానికి దక్కిన గౌరవంగా నాయకులు అభివర్ణిస్తున్నారు. సంధ్యారాణి 2006 నుంచి 2008 వరకు ఎంపిటిసిగా, 2008 నుంచి 2014 వరకు రామగుండం ఎంపిపిగా సేవలందించారు. అనంతరం 2014 నుంచి 2019 వరకు, అలాగే 2019 నుంచి 2023 వరకు వరుసగా 2 సార్లు జెడ్పిటిసిగా ప్రజాసేవలో కీలక బాధ్యతలు నిర్వహించారు.

ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజలతో మమేకమై పనిచేసిన నాయకురాలిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిచిన సంధ్యారాణి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ బీసీ వర్గాల సమస్యలను ఎప్పటికప్పుడు పార్టీ దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారని పలువురు నాయకులు కొనియాడుతున్నారు. ఆమె నియామకం బీసీ మహిళలకు మరింత ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. రామగుండం ప్రాంతంలో మహిళల సమస్యల కోసం నిరంతరం పోరాడే పోరాట వనితగా కందుల సంధ్యారాణి ప్రత్యేక గుర్తింపు పొందారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచి సేవలు అందించిన ఆమెను స్థానికులు కరోనా కాలపు ఝాన్సీ రాణి



లక్ష్మీబాయిగా అభివర్ణిస్తున్నారు. పార్టీ పట్ల నిబద్ధత, కష్టపడే తత్వం, ప్రజల పట్ల మమకారం, సేవా దృక్పథమే ఆమెకు ఈ స్థాయిని తీసుకువచ్చాయని కార్యకర్తలు అభిప్రాయపడు తున్నారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తూ బీసీ వర్గాల అభ్యున్నతికి పనిచేస్తానని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కందుల సంధ్యారాణి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి నాయకులు, మహిళా కార్యకర్తలు, అభిమానులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందనలు తెలియజేస్తున్నారు.

# దోమల నిర్మూలనతోనే డెంగ్యూ వ్యాధికి అడ్డుకట్టు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

దోమల నిర్మూలనతోనే డెంగ్యూ వ్యాధికి అడ్డుకట్ట వేయవచ్చుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కనకం ప్రమోద్ కుమార్ పిలుపునిచ్చారు. జాతీయ డెంగ్యూ నివారణ దినం పురస్కరించుకొని అవగాహన ర్యాలీని పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కనకం ప్రమోద్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా ఆసుపత్రి నుండి అయ్యప్ప టెంపుల్ కూడలి వరకు నిర్వహించి డెంగ్యూ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంకో 15 రోజులలో వర్షాకాలం ప్రారంభం కానుందని, దోమలు పెరిగే అవకాశం ఉన్నదని అన్నారు. దోమల ద్వారా డెంగ్యూ, ఇతర కీటక జనిత వ్యాధులు రాకుండా దోమల వృద్ధిని అరికట్టుటకు మున్సిపాలిటీ, గ్రామ పంచాయితీ సిబ్బందిని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఆరోగ్య, మున్సిపల్, గ్రామ పంచాయితీ సిబ్బంది సమిష్టిగా ప్రజలు ప్రతి మంగళవారం, శుక్రవారం రోజులలో పొడి దినం పాటించునట్లు చేయాలన్నారు.

ఇంటి పరిసరాలలో నీరు నిల్వకుండా చూడాలని, నీటి పాత్రలు, ట్యాంక్ లను మూసి ఉంచాలన్నారు. పగిలిన డ్రమ్ములు, కొబ్బరి చిప్పలు, సీసాలు, కూలర్లలో నీరు నిల్వ ఉంటే దోమలు గుడ్లు పెట్టునని, వాటిని తొలగించాలన్నారు. జ్వరము వస్తే ప్రభుత్వ



ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ లలో రక్త పరీక్ష చేయించుకోవాలని కోరారు. డెంగ్యూ జ్వరం వచ్చిన వ్యక్తిని దోమలు కుట్టకుండా దోమతెరలు కట్టిన మంచంలో పడుకోబెట్టడం చాలా ముఖ్యమన్నారు. కిటికీలకు దోమ తెరలను బిగించుకుని దోమ కాటు నుండి రక్షణ పొందాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కనకం ప్రమోద్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి బి. శ్రీరాములు, కే.వీ. సుధాకర్ రెడ్డి, ఎస్.వేంకటేశ్వర్లు, కె. రమేష్, టి. రాజేశం, పి. రవీందర్, బి. అంజయ్య, సబ్ యూనిట్ అధికారులు, రాఘవాపూర్, రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య పర్యవేక్షకులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## వరల్డ్ అథ్లెటిక్స్ కోచింగ్ కోర్స్‌లో అర్హత సాధించిన ఎరవేన అజయ్‌ను అభినందించిన కలెక్టర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా పెద్దకల్వాల గ్రామానికి చెందిన ఎరవేన అజయ్ వరల్డ్ అథ్లెటిక్స్ కోచింగ్ కోర్స్ లెవెల్1 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి, లెవెల్2 కోర్స్‌కు అర్హత పొందారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అజయ్‌ను శనివారం అభినందించారు. అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ ఏడాది ఏప్రిల్ 1 నుండి 6 వరకు బెంగళూరులో నిర్వహించిన వరల్డ్ అథ్లెటిక్స్ కోచింగ్ కోర్స్ లెవెల్1లో అజయ్ విజయవంతంగా ఉత్తీర్ణత సాధించడం ద్వారా లెవెల్2 శిక్షణకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎరవేన అజయ్ మాట్లాడుతూ, తాను బీపీఈడీ పూర్తి చేసి గత ఎనిమిది సంవత్సరాలుగా ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా సేవలందిస్తున్నానని తెలిపారు. తన శిక్షణలో అనేక మంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చారని పేర్కొన్నారు. భవిష్యత్తులో పెద్దపల్లి జిల్లా నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి అథ్లెట్లను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వరల్డ్ అథ్లెటిక్స్ కోచింగ్ కోర్స్‌ను పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ ప్రయాణంలో తనకు సహకరించిన పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొమ్ము గట్టయ్యతో పాటు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలతో నాణ్యమైన విద్యా బోధన అని జిల్లా విద్యాధికారి శారదా సూచించారు. శనివారం జిల్లా విద్యాధికారి శారదా పెద్దపల్లి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో వారం రోజుల పాటు నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి శారదా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య బోధించడం జరుగుతుందని అన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం విద్యాశాఖలో పెను మార్పులు తీసుకురానుందని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వ పాఠశాలల్లోనే మీ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు భాగస్వామ్య ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి ఎం షేక్, మండల విద్యాధికారి టి. సురేందర్ కుమార్, టీ ఫైబర్ సంస్థ మేనేజర్ శ్రీరామ్ రాహుల్, సిఆర్పిలు బాలసాని వెంకటేశం, సుందరగిరి శ్రీనివాస్, కుంబాల సుధాకర్, యూసుఫ్, టీ ఫైబర్ సంస్థ సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలి

## వైద్యాధికారి కీర్తన

చొప్పదండి,ప్రభాతవార్త:




ప్రజలు డెంగ్యూ వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలని మండల వైద్యాధికారి కీర్తన పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చొప్పదండి లో జాతీయ డెంగ్యూ వ్యాధి దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీని ప్రారంభించినారు. ఎడిస్ ఈజిప్ట్ అనే దోమ కాటు వలన, దినం లోనే ఈ దోమ కాటు వలన డెంగు వ్యాధి సోకుతోందని, దోమలు పుట్టకుండా దోమల కుట్ట కుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ డేంగి ముప్పును అరికట్టాలని, అవగాహన జాగ్రత్తలతోనే సాధ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కీర్తన వైద్యాధికారులు, డాక్టర్ సురేందర్, డాక్టర్ రమణారావు, వెంకటస్వామి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ , జి శ్రీదేవి పర్యవేక్షకురాలు , జాకీర్ హుస్సేన్, పర్యవేక్షకులు ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై భారం మోపుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

మల్యాల/ ప్రభాతవార్త



కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల సామాన్యులు, రైతులు అవస్థలు పడుతున్నారని, డీజిల్ పెట్రోల్ పై ఏకంగా లీటర్ కు మూడు రూపాయలు పెంచి ప్రజలపై ఆర్థిక భారం మోపారని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ విమర్శించారు, శనివారం కొండగట్టులో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు, ముత్యంపేట వరద కాలువ నుండి సంతుల లొద్ది వరకు కొండగట్టులో శాశ్వత మంచినీటి పరిష్కారం కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేపట్టిన పనులే తప్ప తట్టడు మట్టి తీసిన పాపాన పోలేదని, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కొండగట్టు భక్తుల అవస్థల దృష్టిలో పెట్టుకొని పనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు, మల్యాల లోని జగ్గని ఒ ర్రె ప్రక్షాళనకు 2021 లోనే నాలుగు కోట్ల 17 లక్షలు మంజూరు చేయించడం జరిగిందని ఆయన అన్నారు, కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు శ్రీనివాస్, సాగర రావు తిరుపతిరెడ్డి, మధుసూదన్ రావు, అజారుద్దీన్ ,శ్రీనాథ్ సంజీవ్ ,రాజేశం ,దశరథం రాజేందర్, బుజ్జయ్య, శ్రీనివాస్, రవితేజ, సలీం, మల్లేశం పాల్గొన్నారు

# లోకాయుక్త లో ఫిర్యాదుతో విద్యుత్ స్తంభం తొలగింపు

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలంలోని తాటిపల్లి జెడ్పి హైస్కూల్ లో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభం వల్ల విద్యార్థుల భద్రతకు ప్రమాదకరంగా మారిందని , అక్రమంగా వేసిన విద్యుత్ స్తంభం పై అధికారులకు తెలిపినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తూ బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు టైటాస్ లోకాయుక్తకు ఫిర్యాదు చేయడంతో, శనివారం ఉదయం సంబంధిత విద్యుత్ అధికారులు వెంటనే పాఠశాలలో ఏర్పాటుచేసిన స్తంభాన్ని తొలగించారు,కాగా, ఈ విషయమై గ్రామంలో జోరుగా చర్చ నడుస్తుంది,

# శని జయంతికి కొండగట్టులో భక్తుల రద్దీ

మల్యాల/ ప్రభాతవార్త



శని జయంతి సందర్భంగాప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం కు శనివారం వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలి వచ్చి శ్రీస్వామివారిని దర్శించుకున్నారు, అమావాస్య తో పాటు శనిజయంతి కలిసి రావడంతో భక్తులు పెద్ద ఎత్తున కొండపైకి తరలివచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు, ఇదిలా ఉండగా, బుల్లితెర నటి నీలిమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా, అనుబంధాలయాలైన శ్రీ వెంకటేశ్వర స్వామి అమ్మవారినీ, శ్రీ బేతాళ స్వామి ఆలయంలో కూడా దర్శించుకున్నారు, భక్తులు వాహనాలలో కొండపైకి రావడం వై జంక్షన్ వరకు రద్దీగా మారడంతో ఏఎస్ఐ చిలక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు, కాగా ఆలయంలో భక్తులకు ఆలయ ఏఈవో హరిహరనాథ్, సూపరింటెంట్ చంద్రశేఖర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ అశోక్ లు భక్తులకు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు

# మోడల్ స్కూల్ లో ఇంటర్ ప్రవేశం వరం లాంటిది

## నూకపల్లి మోడల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆదిత్య

మల్యాల/ ప్రభాతవార్త



తెలంగాణ మోడల్ స్కూల్ , జూనియర్ కళాశాల నూకపల్లి లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరపు ప్రవేశాల కొరకు అడ్మిషన్లకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని మల్యాల మండలంలోని నూక పల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గుమ్మడి ఆదిత్య కోరారు, ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఇంటర్ ప్రవేశం మోడల్ స్కూల్ లో లభించడం వరం లాంటిదని, పాఠశాల కళాశాలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ఆదర్శవంతంగా నిలుస్తున్నారని ఆయన అన్నారు, 202627 ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చేరగోరే విద్యార్థులు ఆన్‌లైన్ దరఖాస్తులను సమర్పించడానికి, tgms.telangana.gov.in లింక్‌పై క్లిక్ చేసి, తఈనెల 25 లోగా ఆన్లైన్ లో తమ దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన విద్యార్థుల జాబితా 27 మే 2026న నోటీసు బోర్డుపై ప్రదర్శించబడు తుందని, ధృవపత్రాల ధృవీకరణ ప్రవేశ ప్రక్రియ పూర్తి చేయడం 28 నుండి 30 మే 2026 వరకు జరుగుతుందనీ. సీట్ల కేటాయింపు ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షలలోని మెరిట్ మరియు రాష్ట్ర ప్రభుత్వ రిజర్వేషన్ నిబంధనల ఆధారంగా ఉంటుందనీ ఆయన తెలిపారు, ఎంపికైన విద్యార్థినులకు ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్య, 100 మంది బాలికలకు బాలికల హాస్టల్‌లో ఉచిత ప్రవేశం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్‌బుక్‌లు, ఈఏపీసీఈటీ/నీట్ కోచింగ్, ఫిజిక్స్ వల్లా ఖాన్ అకాడమీ వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లకు ఉచిత ఆన్‌లైన్ యాక్సెస్, కెరీర్ కౌన్సెలింగ్, బాలికలకు హాస్టల్ సౌకర్యం, మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ మరియు బ్యూటీ వెల్నెస్ రంగాలలో వృత్తి విద్యా కోర్సులు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, పని వేళల తర్వాత వివిధ సహ పాఠ్య కార్యకలాపాలలో పాల్గొనే అవకాశాలు విద్యార్థులకు కల్పిస్తున్నట్లు, ఉన్నత విద్యకు ఆదర్శ వంతమైన నూకపల్లి మోడల్ స్కూల్లో విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు,

# అక్రమ ఇసుక మైనింగ్ ను అరికట్టాలి

మంగపేట మే15, ప్రభాతవార్త.

మంగపేట మండలం లోని పలు గ్రామాల్లో అక్రమంగా ఇసుక మైనింగ్ జరుగుతుందని దీనిని అరికట్టాలని ములుగు జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబుని శుక్రవారం బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కలవడం జరిగినది. మంగపేట మండలంలో జరుగుతున్న అక్రమ ఇసుక ,మైనింగ్ దందా అరికట్టించడనికి అధ్యక్షుల కి చెప్పడం జరిగిందని. ధీనిపై వెంటనే స్పందించిన లక్ష్మణ్ బాబు నేడు ఉదయం 7:00 గంటలకు ఇసుక తీస్తున్న ఆయా గ్రామాలు వాడగూడం , రామనక్క పేట , ఆకినేపెల్లి మల్లారం గ్రామాలను ప్రత్యేకంగా సందర్శించనున్నారు కావున మండలంలో ఉన్నా బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, మండలం నాయకులు అజరు కావలిసినదిగా కోరారు . కలిసిన వారిలో కొమురం రామ్మూర్తి బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు, గొప్ప వీరయ్య మన్య సీమ రాష్ట్ర అధేక్షులు పాల్గొన్నారు

చొప్పదండి వార్త



# కొనుగోళ్ళు వేగవంతం చేయాలి

చొప్పదండి,ప్రభాతవార్త:



రైతుల కు ఇబ్బంది కలగకుండా కొనుగోళ్ళు వేగవంతం చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు శనివారం చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితశ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానసగంగయ్య, కౌన్సిలర్ లు మండల తహసీల్దార్ నవీన్ కుమార్ కు వేగవంతం కు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేస్తూ కోరారు. రైతులు పండించిన ధాన్యం, మక్కల కొనుగోళ్ళు, రవాణా నిమిత్తం అవసరమగు లారీలు, ట్రాక్టర్ లు, బారదాన్ సంచుల కొరత లేకుండా ధాన్యం, మక్కల కొనుగోళ్ళు వేగవంతం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కౌన్సిలర్ లు ఒలుగొత్తుల సురేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, కొట్టె సునీత అశోక్, కొత్త సుమలత గంగారెడ్డి, ముద్దం రాజేశ్వరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# తారు రోడ్డు నిర్మాణం నాణ్యతతో చేయాలి

## మున్సిపల్ కమిషనర్, చైర్ పర్సన్‌లకు బీఆర్ఎస్ నాయకులు వినతి

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి మున్సిపల్ పరిధిలో సెంట్రల్ లైటింగ్ పనులలో భాగంగా ఇరు వైపుల తారు డబుల్ రోడ్డు నిర్మాణం పనులను నాణ్యతతో చేయాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజు, చైర్ పర్సన్ వడ్లూరు సరితలకు కౌన్సిలర్ కొత్త సుమలత గంగారెడ్డి, మాజీ కౌన్సిలర్లు నలుమాచు జ్యోతిరామకృష్ణ, కొత్తూరి మహేష్, మాదూరి శ్రీనివాస్ లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో సెంట్రల్ లైటింగ్ పనిలో భాగంగా రోడ్డు విస్తరణ పనులు పాత తారు రోడ్డు తొలగించకుండా కొత్తగా దాని పైన తారురోడ్డు వేయుటన నిభందనలకు విరుద్ధంగా ఉన్నందని తెలిపారు. సంబందిత ఇంజనీర్ల అంచనాల ప్రకారం షిల్ట్ తొలగించి రోడ్డు వేయలనీ, పనులకు సంబందించిన అంచనా లెక్కల ప్రకారం పనులు జరుగుట లేదని అన్నారు. ఎస్టిమేట్ ప్రకారం అధికారులు పరిశీలించి పనులు జరిపించాలని కోరారు. రోడ్డు విస్తరణ పనులు నాణ్యతతో చేయకుంటే ఉన్నత అధికారులకు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి నిధులు మంజూరు

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మండలంలో 7 గ్రామాలలో రూ,31,50,000 ల ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణ పనులు చేపట్టేందుకు గాను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ మంజూరు చేయించారని , అలాగే మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన శ్రీ రామ మందిరం ఆలయం స్థలం వద్ద బోరు మంజూరు చేసినందుకు మండల బిజెపి అధ్యక్షులు మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు,

## నేరాల నియంత్రణపై ప్రత్యేక నిఘా

చందుర్తి / ప్రభాతవార్త

గ్రామాల్లో నేరాల నియంత్రణపై ప్రత్యేక నిఘా ఏర్పరచినట్లు, మహిళలపై జరుగుతున్న నేరాలను నియంత్రించడానికి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ అన్నారు, చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో ఉపాధి హామీ పని ప్రాంతానికి శనివారం వెళ్లి మహిళలకు జరుగుతున్న అన్యాయాలు, నేరాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు, పని ప్రాంతంలో లేదా ఏ ఇతర ప్రాంతంలోనైనా మహిళలను వేధించినట్లయితే 112 నెంబర్ కు కాల్ చేయాలన్నారు, ఇంకా ఏమైనా అత్యవసర సమస్య ఉంటే చందుర్తి పోలీస్ స్టేషన్ కు వచ్చి మహిళా పోలీస్ సిబ్బందికి ఫిర్యాదు చేయవచ్చన్నారు, మహిళల భద్రతనే పోలీసుల ధ్యేయమని తెలిపారు, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రవి, సిరివెన్నెల ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు



## వడ్ల కొనుగోలుపై బీజేపీ ఆరోపణలకు కాంగ్రెస్ నేతల ఘాటు కౌంటర్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త

వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాలపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు చేసిన ఆరోపణలకు భారత జాతీయ కాంగ్రెస్ నాయకులు దీటుగా స్పందించారు. గ్రామ శాఖ అధ్యక్షుడు జాగిరి సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు సమావేశమై ఆరోపణలను ఖండిస్తూ కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని పనిచేస్తోందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వహణపై అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకునేలా ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడైనా చిన్నపాటి సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రైతులకు నష్టం జరగకుండా తరుగు, రవాణా, నిల్వ, తూకం వంటి అంశాలపై అధికారులు అప్రమత్తంగా ఉంటూ అన్ని విధాలుగా రక్షణ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. రైతులు వడ్లు కేంద్రాలకు తీసుకొచ్చిన వెంటనే నమోదు, తూకం, రసీదు జారీ ప్రక్రియలు సులభంగా జరిగేలా మార్గదర్శకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. లారీలు, కార్మికుల కొరత వంటి సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పరిష్కరించేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని వెల్లడించారు. రాజకీయ లాభం కోసం కొందరు చేస్తున్న విమర్శలు అసత్య ప్రచారమని, వాస్తవానికి ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి వారికి న్యాయం చేస్తోందని అన్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం రైతులకు మెరుగైన సదుపాయాలు అందుతున్నాయని, ఇది ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనమని చెప్పారు. రైతుల సమస్యల పరిష్కారంలో ఆది శ్రీనివాస్ కీలక పాత్ర పోషిస్తున్నారని, ఆయన మార్గదర్శకత్వంలో రైతులకు పూర్తి న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బత్తిని ఎల్లా గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మానుపాటి పరశురాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతలకోటి రవీందర్ గౌడ్, మారం రాజేశం, వట్టిమల్ల శ్రీనివాస్, మాసం మల్లేశంతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## ఇందిరమ్మ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

గృహనిర్మాణ శాఖ పీడి మాధవరావు

చందుర్తి, ప్రభాతవార్త



గ్రామాలలో ఇందిరమ్మ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని, జిల్లా వ్యాప్తంగా జూన్ 2న పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు పూర్తి చేయనున్నట్లు గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట మాధవరావు అన్నారు, చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ శనివారం అధికారులతో ఇందిరమ్మ గృహ నిర్మాణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద జిల్లాలో 6449 ఇండ్లను మంజూరు చేయగా, ఇందులో 5756 గ్రౌండింగ్ అయ్యాన్నారు. ఇప్పటివరకు 2227 ఇండ్లు నిర్మాణం పూర్తికాగా, బేస్మెంట్ లెవల్లో 692, పునాది లేవల్లో 819, గోడల వరకు 395, స్లాబు వరకు 1643 ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నయన్నారు. జూన్ 2న మెగా గృహప్రవేశాల కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈఈ ఖాజా ముజారుద్దీన్, ఎంపీడీవో రాధా, హౌసింగ్ ఏఈ ఉన్నారు

## సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎం.ఎస్.ఎం.ఈ రుణ వితరణ కార్యక్రమం

కాజీపేట్ మండల్ మే16(ప్రభాతవార్త)

సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల ఎంఎస్ఎంఈ అభివృద్ధి కోసం భారత ప్రభుత్వం, బ్యాంకులు అనేక రుణ వితరణ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. వ్యాపార విస్తరణకు, వర్కింగ్ క్యాపిటల్ (నిర్వహణ మూలధనం) కోసం వివిధ ప్రభుత్వ పూచీకత్తు, రాయితీ పథకాల ద్వారా సులభంగా రుణాలు అందుబాటులో ఉన్నాయి.

## కొనుగోలు జాప్యం.. పట్టించుకోని ప్రభుత్వం

ప్రభాత వార్త కోనరావుపేట



కోనరావుపేట మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాలకార్ బాలాజీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కొనుగోలు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు వడ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన అనంతరం లారీల కొరత కారణంగా నిల్వ సమస్యలు ఎదుర్కొంటున్నారని, మిల్లుల్లో కూడా వడ్లను ఆలస్యంగా దించుకోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సకాలంలో లారీలు అందుబాటులో ఉంచడంతో పాటు మిల్లుల్లో త్వరితగతిన వడ్ల అన్‌లోడింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టె రామచంద్రం, అజ్మీర్ తండా సర్పంచ్ అజ్మీర జయరాం, మండల ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి జలందర్, మండల ఉపాధ్యక్షులు చింతల పరశురాములు, మండల కోశాధికారి వేల్పుల తిరుపతి, సీనియర్ నాయకులు జింక వెంకటి, చల్ల జితేందర్, అంకమల శంకర్, బెండ శీను, గుల్ల విని లచ్చయ్య, చౌటపల్లి వెంకటి, తదితర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## వేములవాడ వార్త

## గల్ఫ్ లో గుండెపోటుతో మాజీ ఉప సర్పంచ్ మృతి

చందుర్తి, ప్రభాతవార్త



చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ పులి బాలేశం (55)శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం ఉపాధి నిమిత్తం గల్ఫ్ కు బాలేశం వలస వెళ్లాడు. శనివారం అక్కడ గుండెపోటుకు గురికాగా తోటి మిత్రులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. అక్కడి నుండి మిత్రులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతునికి భార్య కుమారుడు, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. మల్యాల గ్రామ ఉపసర్పంచిగా పనిచేసే గ్రామ అభివృద్ధికి కృషి చేశారు. అందరితో కలిసి ఉండే బాలేశం మృతి చెందాడని విషయాన్ని గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. బాలేశం మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## పెట్రోల్ డీజిల్ ధరల పెంపుతో సామాన్యులపై భారం

చందుర్తి /ప్రభాతవార్త



పెట్రోల్ డీజిల్ పెంపుదలతో కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలపై భారం మోపిందని చందుర్తి మాజీ ఎంపీపీ చిలు క పెంటయ్య అన్నారు, శనివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వీటితోపాటు ఎరువులపై కూడా ప్రభుత్వం ధరలు పెంచడంతో రైతులు కూడా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందన్నారు, వంట గ్యాస్ ధరలు కూడా పెంచి భారం మోపిందన్నారు, కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలు ఉపసంహరించుకోవాలని లేనిచో బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడుతామన్నారు,

## అత్యాధునిక విద్యను అందిస్తున్న పింగిళి డిగ్రీ కళాశాల

ప్రభాతవార్త సుబేదారి:

పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండ విద్యార్థులకు అత్యాధునిక విద్యను అందిస్తున్నదని హనుమకొండ ఎం ఎల్ ఏ నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, విద్యా వారోత్సవాలలో భాగంగా పింగిళి కళాశాల 2026 27 అడ్మిషన్ పోస్టర్ ను ఎం ఎల్ ఏ నాయిని రాజేందర్ రెడ్డి తమ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు. పింగిళి కళాశాలలోని సైన్స్, ఆర్ట్స్, కామర్స్ మొదలైన అన్ని విభాగాలలో అత్యుత్తమమైన , నాణ్యమైన, అత్యాధునిక బోధన అందిస్తున్న పింగిళి కళాశాలలో విద్యార్థినిలు చేరి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఎం ఎల్ ఏ సూచించారు. కళాశాలలో బి.ఏ, బి.కాం. కాంప్యూటర్స్, బీకాం బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ , బి.బి.ఎ, బీఎస్సీ లైఫ్ సైన్స్, బి.ఎస్సీ ఫిజికల్ సైన్స్, బీఎస్సీ డైర్, పాల్ట్రీ మేనేజ్మెంట్ కోర్సులు ఉన్నాయని, కళాశాలకు జాతీయ స్థాయి న్యాక్ ఏ గ్రేడ్ గుర్తింపు, అటానమస్ హోదా ఉన్నదనీ , సుశిక్షితులైన అధ్యాపకులు ఉన్నారని, సువిశాలమైన కళాశాల భవనం, అధునాతన సైన్స్ ల్యాబ్ లు, కంప్యూటర్ లాబ్ లు, డిజిటల్ తరగతి గదులలో ఆధునిక బోధన జరుగుతుందనీ, సివిల్స్, గ్రూప్స్ ఇంకా అనేక రకాల పోటీ ఎవరవ రోజు విద్యా వారోత్సవాల వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

# మేనిఫెస్టో హామీలను అమలు చేయాలి

## ఉద్యమకారుల డిమాండ్

మంథని ప్రభాతవార్త :



తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ఉద్యమకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకుడు ఎక్కేటి అనంతరెడ్డి, మంథని విజయ్ కుమార్, వేల్పుల గట్టయ్య లు మాట్లాడుతూ 2001లో కేసీఆర్ ప్రారంభించిన జలదృశ్యం ఉద్యమం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన వరకు ప్రస్తుతం ఉన్న 33 జిల్లాల్లో వేలాది మంది ఉద్యమకారులు వివిధ రూపాల్లో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు, ఉద్యమాలు జరిగాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడం స్వాగతించదగ్గ నిర్ణయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల పట్ల చూపిన చొరవ అభినందనీయమని తెలిపారు. అదేవిధంగా మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా ఉద్యమకారులకు బస్సు పాస్, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాలు, పింఛన్లు, ఇతర సంక్షేమ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే అర్హులైన నిజమైన ఉద్యమకారులను మాత్రమే గుర్తించి, తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన నాయకులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, గడ్డం వివేక్, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు తమ పదవులకు రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమానికి మద్దతు తెలిపిన నాయకులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఉద్యమకారుల గుర్తింపు కమిటీలో భాగమైన కే. కేశవరావు, ప్రొఫెసర్ కోదండరాం వంటి నాయకులకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో గోగుల రాజిరెడ్డి, గుర్రం దేవేందర్, జాడి జంపయ్య, జిముడ కొండన్న, కాసిపేట సాంబయ్య, ముస్కుల ప్రభాకర్ రెడ్డి, తాటి బుచ్చన్న, కుంట బద్రి, రొడ్డ లింగయ్య, మంథని సాయి కుమార్, కండెల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త

## గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రజా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం

రామగిరి ప్రభాతవార్త



రామగిరి, కమాన్పూర్, పెద్దపల్లి ,మండలాల సర్పంచులు ఉప సర్పంచులతో కమాన్పూర్ మండలంలోని గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం ఉదయం 11 గంటలకు కళాశాల ఆవరణలో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ కాశీమల్ల సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. రామగిరి మండలంలోని కల్వచర్ల, రత్నాపూర్, పన్నూర్, నాగేపల్లి, బేగంపేట, ఆదివారం పేట, రాజాపూర్, లద్నాపూర్,లొంగకేసారం, అలాగే కమాన్పూర్ మండలంలోని జూలపల్లి, పెంచికల్ పేట, కమాన్పూర్, రొంపి కుంట, పేరపల్లి, నాగారం, సిద్ధిపల్లె, గొల్లపల్లి, గుండారం, అలాగే పెద్దపల్లి మండలంలోని రంగాపూర్, రాఘవపూర్, సబ్బితం, గ్రామాలలోని సర్పంచులు ఉప సర్పంచులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మీ అందరి సహాయ సహకారాలతో గుండారం గ్రామంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఉత్తమ ర్యాంకులను మరియు ఉత్తమ ఫలితాలను సాధించడం జరుగుతోందనీ దీనికిగాను వివిధ గ్రామాల సర్పంచులు మరియు ఉపసర్పంచ్ లు కళాశాల అభివృద్ధి కోసం మీ విలువైన సూచనలు మరియు సహాయ సహకారాలు అందించగలరని కావున ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## బోయిని పేట సమస్యలకు పరిష్కారం చూపండి



మంథని ప్రభాతవార్త:

మంథని మున్సిపల్ పరిధిలోని బోయినిపేట ప్రాంత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు వార్డు కౌన్సిలర్ పోతరవేణ శ్రీలత క్రాంతి వినతి పత్రం అందించారు. శనివారం హైదరాబాద్ లోని మినిస్టర్ కార్యాలయంలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి బోయిన్ పేట్ వివిధ సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మంత్రి బోయినిపేట సమస్యల పైన సానుకూలంగా స్పందించి త్వరితగతిన వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కౌన్సిలర్ తెలిపారు. కాగా సమస్యలపై సానుకూలంగా స్పందించి వెంటనే సమస్యలు పరిష్కారిస్తామని హామీ అందించిన మంత్రి శ్రీధర్ బాబుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామీణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట



రామగిరి ప్రభాతవార్త

గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి లో ముందుకు వెళ్తుందని, ఆ దిశగా గ్రామీణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుద్దార్తి బుచ్చయ్య పటేల్ అన్నారు. రామగిరి మండలంలోని బుధవారం పేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు సీసీ రోడ్డు పనులకు శనివారం కొబ్బరికాయ కొట్టి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బుద్దార్తి బుచ్చన్న పటేల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి మరియు అంతర్గత రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ప్రజలకు మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కన్నూరి రవీందర్, వార్డు సభ్యులు కన్నూరి రాకేష్, కన్నూరి శ్రావణ్, శీలం రాజేంద్ర ప్రసాద్, ఎంజాల సతీష్, కన్నూరి కనకయ్య, ఎంజాల శ్రీను, పంచాయతీ కార్యదర్శి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల కమిటీపై హర్షం

రామగిరి ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమకారుల కమిటీ వేసినందుకు తెలంగాణ ఉద్యమ కారులు హర్షం వ్యక్తం చేశా రు. శనివారం రామగిరి మండల కేంద్రంలోనీ సెంటనరీకాలనీ స్టేడియం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి మేనిఫెస్టో చైర్మన్ శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ ,కోదండరాం , అద్దంకి దయాకర్ ,నారాయణ, కేకే చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తొలి మలి చివరి దశ ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్ బి. వనజా రాణి, చిలివేరిసుధాకర్, దాసరి రామస్వామి, సిహెచ్ ప్రతాపరెడ్డి, కొండ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ జన్మదినం



రామగిరి ప్రభాతవార్త

మంథని ప్రజాస్వామ్య పోరాటం - మే 16 విముక్తి దినాన్ని పురస్కరించుకొని, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ జన్మదిన వేడుకలు రామగిరి మండలంలో శనివారం బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని కల్వచర్ల గ్రామంలోబిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జాపతి శేఖర్, బొంకూరి పోషం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే ముస్త్యాల గ్రామంలో ఉపసర్పంచ్ బాసినేని వినోద సత్యనారాయణ, సుందిళ్ల రాజు, బొద్దుపల్లి రవి ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పాకెట్లను పంపిణీ చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. తీవ్ర ఎండల మధ్య కూలీలకు చల్లని మజ్జిగ అందజేయడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని రుద్రారం గ్రామంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సమాజ సేవే లక్ష్యంగా నిర్వహించిన ఈ రక్తదాన శిబిరానికి యువత నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేండ్ల అశోక్ వార్డు సభ్యులు రేండ్ల కుమార్ మల్యాల పద్మ, అసం రాము, మేడలోని సదానందం, రేండ్ల సత్తయ్య, ఇరుగురాళ్ల సంతోష్, ముత్యం రాజయ్య, శంకర్ , గోశిక నరసయ్య, కాశిపేట ప్రశాంత్, మద్దెల కొమురయ్య, రైతు రమేష్, సుందిళ్ల సతీష్, బొంద్లా అంజయ్య, ఆవులూరి సాగర్, సాధుల సందీప్, బొద్దుపెల్లి రాకేష్, సిద్ద శేఖర్, సుధమల్ల రోహిత్, పులి అభిలాష్, కంది గురువయ్య, రామగిరి కృష్ణ, అవునూరి రాజేశం, ఎలుకటూరి అరవింద్, బొద్దుపల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలి



రామగిరి ప్రభాతవార్త

రైతులు తమ పంట పొలాల్లో సేంద్రియ వ్యవసాయం సాగు ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించవచ్చుని శాస్త్రవేత్త డాక్టర్ ఓదెల సంపత్ అన్నారు. శనివారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమం సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతు వానాకాలంలో వరి రకాలైన బిపిటి , కేఎనం, హెచ్ఎంటి ఆర్ఎన్ఆర్, సోనా,జైశ్రీరాం, వంటి బోనస్ ఇచ్చే సన్న రకాలను సాగు చేయాలని సూచించారు .రైతులు తక్కువ యూరియా వాడడం వల్ల సాగు ఖర్చు తగ్గడమే కాకుండా నేలతల్లి ఆరోగ్యం కాపాడబడుతుందని, అవసరం మేరకు మాత్రమే రసాయనాలు వినియోగించి ప్రకృతిని రక్షించాలని, అదేవిధంగా వరి తో పాటు ఇతర పంటలైన ఆయిల్ ఫామ్ సాగు చేయడం, పంట మార్పిడి ద్వారా సుస్థిర ఆదాయం పొందవచ్చుని పేర్కొన్నారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా సాగు చేయడం ద్వారా ఆరోగ్యమైన ఆహారాన్ని భావితరాలకు అందించవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ ఏఈఓ అరవింద్, రైతుల పాల్గొన్నారు.

## యమధర్మరాజు ఆలయంలో అభిషేకం.

ధర్మపురి,ప్రభాతవార్త.



భరణి నక్షత్రం పర్వదిన సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ యమధర్మరాజు ఆలయంలో స్వామివారికి శనివారం అభిషేకం నిర్వహించారు. అర్చకులు వేద పండితులు ఉదయం వేళలో శ్రీ యమధర్మరాజు వారికి పురుష సూక్తం,శ్రీ లక్ష్మీ సూక్తం, మన్య సూక్తంతో అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయుష్య హోమంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించగా,స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

## నృసింహాలయంలో రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ల పూజలు.

ధర్మపురి,,ప్రభాతవార్త.



ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, దేశాల భూపాల్ లు శనివారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు,అర్చకులు మొదటగా వారిని ఆలయంలోకి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి శేషవస్త్రంతో పాటు ప్రసాదాన్ని అందించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ శాలువాలతో వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఆగమ పాఠశాలను సందర్శించిన మంత్రి

ప్రభాతవార్త, పెగడపల్లి



మండలంలోని బతక పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న యతి రాజా చాత్తాద శ్రీవైష్ణవ ఆగమ పాఠశాలను శనివారం సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి పాఠశాల విద్యార్థులను ప్రతిభా పాటవాలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా మంత్రి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వేద విద్య అధ్యయనం ప్రతి విద్యార్థి శ్రద్ధగా అలవర్చుకోవాలన్నారు. వేద సంస్కృతి పరిరక్షణ ధ్యేయంగా ఆగమ పాఠశాల పనిచేస్తున్నాయన్నారు. అర్చకత్వంలో రాణించాలంటే, చిన్నప్పటినుంచి విద్యార్థులు తమ సృజనాత్మకతనునాగరాజు మహేంద్ర చార్య, నాగరాజు శ్రీనివాసచార్య, మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, మార్కండేయ దేవాలయ కమిటీ చైర్మన్ ఎలగొండ వెంకటరమణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మహిళా సాధికారత లక్ష్యంగా ముందుకు

.పెగడపల్లి, ప్రభాతవార్త:



మహిళల ఆర్థిక సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం సుద్దపల్లి, దోమలకుంట గ్రామాల్లో మహిళా సంఘాల వీఓ భవనాలకు మంత్రి శనివారం శంకుస్థాపన చేశారు. బక్కపల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని అన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని లక్ష్యంతో మహిళా శక్తి పథకం ద్వారా రుణాలు అందజేసి వారి ఆర్థిక ఎదుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సుద్దపల్లి గ్రామంలో రూ. 20 లక్షల అంచనా వ్యయంతో వీఓ భవనం, దోమలకుంట గ్రామంలో రూ. 10 లక్షల అంచనా వ్యయంతో వీఓ భవనానికి శంకుస్థాపన చేశారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోని మహిళా సంఘాలకు వివో భవనాలు నిర్మాణం చేస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్లు ముంజ మహేశ్వర్ మధుకర్, సింగసాని లక్ష్మణ్, బండారి మనమ్మ శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు కడారి తిరుపతి, నాయకులు ఒరుగ ల శ్రీనివాస్, సంధి మల్లారెడ్డి, ఎలగొండ కృష్ణహరి,సింగసాని స్వామి, చెట్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు వంగపల్లి రైతువేదికలో అవగాహన సదస్సు

కమలాపూర్: ప్రభాత వార్త.



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల వరంగల్ వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని శనివారం కమలాపూర్ మండలం వంగపల్లి రైతువేదికలో విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ కళాశాల ఉద్యానవన విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఇ.రాంబాబు రైతులకు సాగులో మెళకువలు వివరించారు. తక్కువ యూరియా వాడకంతో ఖర్చు తగ్గడంతో పాటు భూసారం కాపాడుకోవచ్చని సూచించారు. పంట మార్పిడి ద్వారా చీడపీడల ఉధృతి తగ్గి అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. నీటిని పొదుపుగా వాడుకునే బిందు, తుంపర సేద్యం వంటి సమర్థవంతమైన నీటి యాజమాన్య పద్ధతులను పాటించాలన్నారు. పచ్చిరొట్ట ఎరువులు, జీవన ఎరువుల వాడకంతో భూసారాన్ని పెంచుకోవాలని, సేంద్రియ వ్యవసాయంతో నాణ్యమైన దిగుబడులతో పాటు మంచి ధర పొందవచ్చని వివరించారు. రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా చౌడు భూముల పునరుద్ధరణకు జిప్సం వాడకం, సేంద్రియ ఎరువుల వినియోగం వంటి యాజమాన్య పద్ధతులను సూచించారు.వెటర్నరీ విభాగం టీచింగ్ అసోసియేట్ డాక్టర్ వి.పావని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పశువుల పాకల నిర్మాణానికి అందిస్తున్న సబ్సిడీ పథకాల వివరాలు తెలిపారు. వర్షాకాలంలో పశువులకు సోకే గాలికుంటు వ్యాధి నివారణకు ముందస్తు టీకాలు వేయించడం, పరిసరాల పరిశుభ్రత పాటించడం వంటి జాగ్రత్తలు వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారి జయప్రకాష్ రెడ్డి రైతులకు క్రాప్ బుకింగ్, ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఆవశ్యకతను వివరించారు. ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలంటే ప్రతి సీజన్‌లో పంట వివరాలు నమోదు తప్పనిసరి అని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థినులు జె.సంధ్య, టి.వైష్ణవిలు, గ్రామ రైతులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శాస్త్రవేత్తలు నేరుగా రైతుల క్షేత్రాల వద్దకు వచ్చి సందేహాలు నివృత్తి చేయడంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు

# ధర్మపురి వార్త

## అలయన్స్ క్లబ్ సలహాదారు బాబు జన్మదిన వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఇల్లంతకుంటలో అలయన్స్ క్లబ్ సలహాదారుడు మొగిల్ల బాబు జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు ఐలయ్య,క్లబ్ మండల అధ్యక్షుడు బండారి నర్సయ్య,ప్రధాన కార్యదర్శి బాలరాజు, కోశాధికారి బొంగోని సత్యనారాయణ, పిఆర్ఓ మామిడి రాజెల్లెం,సలహాదారుడు పర్స ఐలయ్య,మీడియా ఇంచార్జి దయ్యాల సురేష్,బ్లడ్ డోనర్ ఇంచార్జి అంతటి తిరుపతి,సలహాదారులు బొమ్మకంటి దినేష్, కీసర కనకయ్య,రేగుల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

## తల్లిదండ్రులు భగవత్ స్వరూపులు

ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్.



మే 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాల సంస్కార్ కార్యక్రమంలో శనివారం సాయిబాబా మందిర ధర్మకర్త, ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. చిన్నారుల్లో సంస్కారం, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులు, గురువులు, పెద్దలను గౌరవించడం భారతీయ సంస్కృతికి మూలస్తంభమని పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచే మంచి అలవాట్లు అలవరచుకుంటే భవిష్యత్తులో ఉన్నత వ్యక్తిత్వంతో ఎదగవచ్చని విద్యార్థులకు సూచించారు. విద్యతో పాటు వినయం, బాధ్యత, మానవత్వం కూడా సమానంగా అవసరమని వివరించారు. అలాగే హిందూ ధర్మ ప్రచార పరిషత్, తిరుమల తిరుపతి దేవస్థానం వారు ముద్రించిన"మానవులందరికీ భగవద్గీత" పుస్తకాలను విద్యార్థులకు అందజేసి, ప్రతిరోజూ కొంతసేపైనా పుస్తక పఠనం చేయాలని ప్రోత్సహించారు. భగవద్గీత బోధనలు జీవితానికి దారిదీపంలా నిలుస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షులు కటంగూరు సత్యనారాయణ రెడ్డి, ప్రభు చైతన్య, లక్ష్మీ రావు, అనిత, అనిత, కె.వి రావు, నరేష్, శ్రీకాంత్, సరోజన, రఘు తదితరులు పాల్గొన్నారు. బాల సంస్కార్ కార్యక్రమం విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించడంలో విశేష పాత్ర పోషిస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు

# మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి..

## ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలి..

## కలెక్టర్ చిత్రా మిశ్రా

*కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:*

కరీంనగర్ నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి లక్ష్య సాధన దిశగా సమన్వయంతో ముందుకెళ్లాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆర్డీవోలు, తహసీల్దార్లతో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మ్యాపింగ్ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దశను ప్రణాళి కాబద్ధంగా అమలు చేస్తూ ఎలాంటి జాప్యానికి తావులేకుండా పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మ్యాపింగ్ ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించి వేగవంతంగా ముందుకు తీసుకెళ్లాలని, ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.కరీంనగర్‌లోని




పద్మనగర్, ఆరేపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించేందుకు అన్ని రకాలుగా సిద్ధం చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనుల పురోగతి, మౌలిక సదుపాయాలు, పెండింగ్ అంశాలపై నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ కీలక సూచనలు చేశారు. ఇంకా మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి ఇండ్లను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. విద్యుత్, నీటి సరఫరా, పారిశుద్ధం వంటి అన్ని సౌకర్యాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ పనుల పూర్తి చేసే అంశంపై ప్రత్యేక దృష్టి సారించి సమయపాలనతో ముందుకెళ్లాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డి శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్, తహసీల్దారులు లక్ష్మీ శ్రీ నరసింహారావు, నరేందర్, వెంకటలక్ష్మి శ్రీ, అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి అన్న.. జర మా నియోజకవర్గాన్ని.. మా ప్రజల సమస్యలను పట్టించుకోండి..

### చిరకాల సమస్యలు.. ప్రజలను వెంటాడుతున్నాయి..

### రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి.. ఎమ్మెల్యే కౌశిక్ వినతి పత్రం..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి హుజురాబాద్ నియోజకవర్గం నాటి నుండి నేటి వరకు కంచుకోట కావడంతో కేసిఆర్ పరిపాలన దక్షతపై ఉన్న పరిపూర్ణ నమ్మకంతో హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు ఈ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గత రెండున్నర సంవత్సరాలుగా నియోజకవర్గంపై, నాపై కక్షకట్టినట్లుగా ప్రజల మౌళిక వసతుల సదుపాయం కోసం నియోజకవర్గంలో చిరకాలంగా ఉన్న నీటి పారుదల ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంలు అనేక సమస్యలపై ఎన్ని సార్లు మొర పెట్టుకున్న రాష్ట్ర సర్కార్ నాపై కక్షకట్టి నియోజకవర్గానికి నిధుల కేటియింపులో సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నదని హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి శనివారం హైద్రాబాద్ రాష్ట్ర సచివాలయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని కలిసి నియోజకవర్గ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు.

శంకరపట్నం మండలంలో కల్వల ప్రాజెక్టు పున:రుద్ధరణ కోసం, ఇతరత్ర మరమ్మతుల కోసం 70కోట్ల నిధులు మంజూరు చేయాలని ఆ చిన్న ప్రాజెక్టు వేలాది ఎకరాలకు సాగునీరు అందిస్తుందని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల శంకరపట్నం, వీణవంక, జమ్మికుంట మండలాలకు చెందిన రైతులు సాగునీటి సౌకర్యం మెరుగుపడి సుమారు 8వేల ఎకరాల ఆయకట్టు ఈ ప్రాంత రైతాంగానికి లాభం చేకూరుస్తుందని ఆయన పేర్కొన్నారు. అలాగే హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయితీ పెద్ద చెరువు ప్రధాన కట్టపై బోగం వాణి తూము వద్ద చెరువుకు బుంగపడి ఆరు మాసాలు గడుస్తున్నప్పటికి నీటిపారుదల శాఖ అధికారులుగానీ, స్థానిక రెవెన్యూ యంత్రాంగం గానీ స్పందించకపోవడంతో ఆ చెరువు కింద సుమారు 700 ఎకరాల విస్తీర్ణంలో వేసంగి వరిపంట వేయలేదని ఇప్పటి వరకు మరమ్మత్తులు చేయలేదని, రేపు



వచ్చే వర్షాకాలంలో వర్షపాతం అధికంగా ఉంటే చెల్పూర్ పెద్ద చెరువు కట్ట మైసమ్మ వద్ద బోగం వాణి తూము వద్ద గండి పడే ప్రమాదం పొంచి ఉందని జిల్లా మంత్రులు నీటి పారుదల శాఖ అధికారులు తక్షణమే స్పందించి మరమ్మత్తులు చేయాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని వేడుకున్నారు.

విలాసాగర్, తనుగుల బ్రిడ్జి సమీపాన ఇసుక మాఫీయాలు చెక్ డ్యాంను కూల్చివేయడంతో ఈ వేసవిలో సాగునీరు, తాగునీరు, బోరు బావుల్లో నీరులేకుండా పోవడంతో పశుపక్షాదులు ఇప్పటికే అలమటిస్తున్నాయని, చెక్‌డ్యాంను యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయాలని కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలో అనేక గ్రామాలలో చెరువులు, కుంటల కట్టలు మరమ్మత్తులు లేక ప్రమాదస్థాయిలో ఉన్నాయని, నియోజకవర్గంలోని రైతులు మొరపెట్టుకుంటున్నారని రైతుల కోసం ఈ ప్రాంత ప్రజల కోసం రాజకీయాలకు అతీతంగా హుజురాబాద్ నియోజకవర్గానికి తక్షణమే చెరువు, కుంటల మరమ్మత్తులకై నిధులు మంజూరు చేసి మరమ్మత్తులు చేయాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి తన గోడును వెల్లబోసుకున్నారు.

# గోరక్షణే ధ్యేయం తాటిపల్లి సురభి గోశాలలో జగిత్యాల వాసుల వినూత్న కార్యక్రమం

*జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త*

గోమాత ఆకలి తీర్చడమే పరమావధిగా జగిత్యాల పట్టణానికి చెందిన పలువురు దాతలు ఒక వినూత్నమైన సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న తాటిపల్లి సురభి గోశాలలోని గోవుల గ్రాసం, గడ్డి, తవుడు, మేత తదితర అవసరాల కోసం సరికొత్త పద్ధతిలో విరాళాలు సేకరిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.జగిత్యాలకు చెందిన ప్రముఖులు ఊటూరి అశోక్ కుమార్, తాటికొండ శ్రీనివాస్, బొసెట్టి లవ కుమార్ ఒక బృందంగా ఏర్పడి ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి నెల అమావాస్య రోజున ఒక్కొక్కరి వద్ద నుండి కేవలం 100 రూపాయల చొప్పున విరాళాలు సేకరించి, ఆ మొత్తంతో గోవులకు అవసరమైన గ్రాసాన్ని అందించాలని వారు నిశ్చయించారు. ఇందులో భాగంగానే నేడు 14 వేల రూపాయల విలువైన తవుడు, పెసర పొట్టు, నాణ్యమైన మేతను గోశాలకు విరాళంగా అందజేశారు.గోమాత సుభిక్షంగా ఉంటేనే దేశం బాగుంటుంది బ్రహ్మశ్రీ పాలేపు చంద్రశేఖర శర్మ, ప్రముఖ పౌరాణిక వేద పండితులుఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ పౌరాణిక వేద పండితులు బ్రహ్మశ్రీ పాలేపు చంద్రశేఖర శర్మ మాట్లాడుతూ.. గోవు యొక్క విశిష్టతను, వాటికి సమర్పించే ఆహార ప్రాధాన్యతను శాస్త్రోక్తంగా వివరించారు. గోమాత సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని, గోవులు బాధపడితే దేశం కష్టాల పాలవుతుందని హెచ్చరించారు. గోవులను రక్షించుకోవాల్సిన, అవి ఆకలితో అలమటించకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందంటూ ఆయన పిలుపునిచ్చారు.ఈ సేవా కార్యక్రమంలో తాటిపల్లి సురభి గోశాల అధ్యక్షుడు ద్పీ. తురగ రాజిరెడ్డి, కార్యదర్శి బండారు కమలాకర్ రావు, కోశాధికారి జలగం జలంధర్ రావు పాల్గొని నిర్వాహకుల చొరవను అభినందించారు. వీరితో పాటు ప్రముఖ సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, దాతలు ఊటూరి అశోక్ బాబు, భాశెట్టి లవకుమార్, తాటికొండ శ్రీనివాస్, ఊటూరి ఓంకార్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విచ్చేసిన అతిథులందరికీ నిర్వాహకులు అల్పాహార వసతిని ఏర్పాటు చేశారు.ఈ వినూత్న కార్యక్రమం పట్ల స్థానికంగా ప్రశంసల జల్లు కురుస్తోంది.



# గోవుల అక్రమ రవాణాపై ఉక్కుపాదం

### కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో 6 చెక్‌పోస్టుల ఏర్పాటు

### హిందూ మత సంఘాల ప్రతినిధులతో సీపీ సమీక్షా సమావేశం

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

బక్రీద్ పండుగను పురస్కరించుకుని కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. శనివారం కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో విశ్వ హిందూ పరిషద్ , బజరంగ్ దళ్, గోరక్ష ప్రముఖ్ తదితర హిందూ మత సంఘాల ప్రతినిధులతో సీపీ గౌష్ ఆలం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, పండుగ వేళ ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే సహించేది లేదని స్పష్టం చేశారు. పశువుల అక్రమ రవాణా లేదా గోవధకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా తక్షణమే






పోలీసులకు సమాచారం ఇవ్వాలని చట్టాన్ని ఉల్లంఘించకూడదని హెచ్చరించారు. అలా కాదని చట్టాన్ని అతిక్రమిస్తే తెలంగాణ గోవధ నిషేధ, జంతు సంరక్షణ చట్టం 1977 ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని తేల్చి చెప్పారు.రాష్ట్రంలో గోవుల అక్రమ రవాణాను పూర్తిగా నిషేధించినట్లు సీపీ తెలిపారు. పశువుల రవాణాకు సంబంధించి నిబంధనలను ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు.ఇక నుండి రవాణా చేసే పశువులకు సంబంధించి వెటర్నరీ డాక్టర్లు జారీచేసే పత్రాలు తప్పనిసరిగా తనిఖీ చేస్తారు.పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా 121 చెక్‌పోస్టులు, 52 అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు పనిచేస్తున్నాయని.. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేకంగా 6 చోట్ల చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు సీపీ వెల్లడించారు.కమిషనరేట్ పరిధిలో కరీంనగర్ రూరల్ లోని ముగ్ధంపూర్ , కొత్తపల్లి మండలం చింతకుంట, చొప్పదండి మండలం ఆర్నకొండ, గంగాధర మండలం తుర్కాసినగర్, తిమ్మాపూర్ మండలం రేణికుంట, హుజురాబాద్‌లోని పరకాల క్రాస్ రోడ్డు వద్ద చెక్ పోస్టు ఏర్పాటు చేశామన్నారు.ఈ చెక్‌పోస్టుల వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సరిపడా పోలీసు సిబ్బందిని కేటాయించామని, రానున్న రెండు వారాల పాటు నిరంతరం మరింత పటిష్ట భద్రతను కొనసాగిస్తామని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, హిందూ సంఘాల పెద్దలు ఉట్కూరి రాధాకృష్ణ రెడ్డి, రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీదర్ బాబు ని కలిసి న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్, కేంద్రీయ విద్యాలయం కోసం చల్గల్ లో స్థలం కేటాయించాలని కోరుతూ వినతి పత్రాన్ని అ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అందజేశారు.జగిత్యాల ప్రాంతానికి సంబంధించిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్, కేంద్రీయ విద్యాలయం స్థలం కేటాయింపు కొన్ని రోజులుగా వాయిదా పడడం తో నీటి పారుదల శాఖ మంత్రి గారిని గతం లో కలిసి వినతి పత్రాన్ని అందజేయటం జరిగింది అదేవిదంగా స్థలం కేటాయించడానికి జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కూడా పూర్తిగా సహకారం అందిస్తున్నారు అని ఎమ్మెల్యే తెలిపారు.ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీదర్ బాబు ని శనివారం వారి కార్యాలయం లో కలిసి పని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం కోసం స్థలం కేటాయించాలని,చాలా రోజుల నుండి స్థలం కేటాయింపు వాయిదా పడడం జరుగుతుంది అని,స్థలం కేటాయించాలని వినతి పత్రాన్ని అందజేయగా స్పందించిన మంత్రి శ్రీదర్ బాబు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి తెలిపారు మరియు సంబంధిత ఉన్నత అధికారులకు స్థలం త్వరితగతిన స్థలం కేటాయించాలని అధికారులను ఆదేశించడం జరిగింది అని అన్నారు.



# గుర్తింపు నేతల వసూళ్ల పర్వం?

## సింగరేణి కార్మికులపై ఆర్థిక భారం మోపుతున్నారన్న ఆరోపణలు

## భూపాలపల్లి ఏరియాకు బదిలీలు ఆపిస్తామంటూ లక్షల్లో వసూళ్లు?

### విజిలెన్స్ వ్యవస్థ మోనం !

గోదావరిఖని, ప్రభాత వార్త: ..

... సింగరేణి సంస్థలో కొందరు ఎర్రజెండా కార్మిక సంఘాల నేతల పేరుతో భారీ స్థాయిలో వసూళ్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు కార్మిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. భూపాలపల్లి ఏరియాకు బదిలీ కాకుండా అడ్డుకుంటామని హామీ ఇస్తూ కొందరు కార్మికుల వద్ద నుంచి లక్ష రూపాయల నుంచి రెండు లక్షల వరకు వసూలు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ వ్యవహారంలో ఇప్పటికే సుమారు 30 మంది కార్మికుల నుంచి డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.సింగరేణిలో ఇటీవల చోటుచేసుకుంటున్న బదిలీల నేపథ్యంలో కొందరు కార్మికులు తమకు అనుకూల ప్రాంతాల్లోనే కొనసాగేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పరిస్థితిని అవకాశంగా మలుచుకున్న కొందరు సంఘ నేతలు, తమకు ఉన్న పరిచయాలు మరియు ప్రభావాన్ని చూపిస్తూ కార్మికులను నమ్మిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. "బదిలీ ఆపిస్తాం", "ఆర్డర్ రద్దు చేయిస్తాం", "పైస్థాయిలో మాట్లాడుతున్నాం"అంటూ డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలు కార్మికుల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తున్నాయి.భూపాలపల్లి ఏరియాకు వెళ్లకుండా చూడటమే కాకుండా, ఇప్పటికే జారీ అయిన బదిలీ ఉత్తర్వులను నిలిపివేస్తామంటూ పెద్ద మొత్తాల్లో నగదు వసూలు చేశారని కొందరు కార్మికులు గోప్యంగా చెబుతున్నట్లు సమాచారం. అయితే ఇప్పటివరకు ఎవరూ అధికారికంగా ఫిర్యాదు చేయకపోవడంతో వ్యవహారం అంతర్గత చర్చలకే పరిమితమైంది.ఈ ఆరోపణల నేపథ్యంలో సింగరేణి విజిలెన్స్ విభాగం పాత్రపై కూడా ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఇంత పెద్ద ఎత్తున డబ్బుల లావాదేవీలు జరుగుతున్నాయన్న ప్రచారం ఉన్నప్పటికీ విజిలెన్స్ అధికారులు ఎందుకు స్పందించడం లేదన్న సందేహాలు కార్మిక వర్గాల్లో వినిపిస్తున్నాయి. కొందరు నేతలపై గతంలో కూడా ఇలాంటి ఆరోపణలు వచ్చినప్పటికీ చర్యలు తీసుకోలేదని కార్మికులు అంటున్నారు.సంఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కార్మికులు కోరుతున్నారు. వసూళ్ల ఆరోపణలు నిజమైతే కార్మిక సంఘాల విశ్వసనీయతకే దెబ్బతగిలే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. మరోవైపు ఈ ఆరోపణలను కొందరు సంఘ నేతలు ఖండిస్తున్నట్లు తెలిసింది. తమపై కావాలనే అపప్రథ కల్పిస్తున్నారని వారు చెబుతున్నట్లు సమాచారం.

# గురుకుల కళాశాలకు నూతన ప్రిన్సిపాల్



గోదావరిఖని ,ప్రభాతవార్త;

రామగుండం మహిళా గురుకుల కళాశాలకు నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన తేజస్విని మేడంను పేరెంట్స్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. కళాశాల అభివృద్ధితో పాటు విద్యార్థినుల బంగారు భవిష్యత్తు కోసం తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. పేరెంట్స్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి సతీష్ మాట్లాడుతూ విద్యార్థినులకు నాణ్యమైన విద్య అందించడంలో కళాశాల మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కళాశాల చైర్మన్ ఉషారాణి మురళి, ప్రధాన కార్యదర్శి భాగ్యలక్ష్మి, వైస్ చైర్మన్ మాధవి, కోశాధికారి అంజలి కూడా ప్రిన్సిపాల్ తేజస్వినికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు రజిత, సంధ్యారాణి, పేరెంట్స్ కమిటీ నాయకులు నవీన, శైలజ, కన్నం సంపత్, జ్యోతి, ప్రియాంక, కళ్యాణి, కవిత, శిరీష, స్వాతి, మమత, సునీత, రజిని, విజయ, యమునా, స్వప్న ప్రియ, భవాని, విజయలక్ష్మి, సమత, విజయ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు డ్రాయింగ్,సాంస్కృతిక ప్రదర్శనలు,బొమ్మల తయారీ పోటీలు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలంలోని ప్రభుత్వ అన్ని పాఠశాలల్లో మే 11 నుండి 17 వరకు నిర్వహిస్తున్నటు వంటి విద్యా వారోత్సవాలలో భాగంగా మే 16 (ఆరవ రోజు శనివారం): ఆర్ట్స్, క్రాఫ్ట్స్ కల్చరల్ డే కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు.విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు,సాంస్కృతిక ప్రదర్శనలు,బొమ్మల తయారీ పోటీలు మొదలగునవి నిర్వహించారు.ఈ పోటీలలో గెలుపొందిన విజేతలను మండల విద్యాధికారిని కే. సరస్వతి అభినందించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీయడానికి,పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి



పెద్దపల్లి, ప్రభాతవార్త:

అర్హులైన జర్నలిస్టులందరికీ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కటుకూరి మల్లేష్, ఆరెల్లి మల్లేష్ విజ్ఞప్తి చేశారు. శనివారం హైదరాబాదులో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జీ.ముకుంద రెడ్డిని వారు మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేశారు. అనంతరం తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కటుకూరి మల్లేష్, ఆరెల్లి మల్లేష్ లు సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శితో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులు ఎన్నో సంవత్సరాలుగా జర్నలిస్టు వృత్తిని నమ్ముకొని ప్రభుత్వాలకు, ప్రజలకు వారధిగా నిలుస్తూ అనేక సమస్యలను వెలికితీస్తూ జీవిస్తున్నారని వివరించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులపై అనేక ఆంక్షలు పెట్టి గుర్తింపు కార్డులు ఇవ్వకుండా వేధిస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించి గతంలో ఇచ్చిన విధంగా ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా అన్ని జిల్లాల్లో ఉన్న తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టులకు గుర్తింపు కార్డుల కమిటీలో చోటు కల్పించాలని సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జీ ముకుంద రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కుంటోళ్ల వెంకటస్వామి, ఈరోళ్ల పురుషోత్తం, సంతోష్, రాజన్న, బాబు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్త్యాల లోచలివేంద్రం కూల్చి వేసిన బాధ్యులపై చర్యలు చేపట్టాలి



రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కొందరు సొంత పార్టీకి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు లారీతో కూల్చివేశారనీ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ సామాజిక కార్యకర్త రామగిరి లావణ్య నాగరాజ్ శనివారం ఆరోపించారు. స్వంత ఖర్చులతో నిర్మించిన చలివేంద్రాన్ని ధ్వంసం చేశారని ఆమె ఆరోపించారు. ఘటనపై పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగిందని కానీ ఈ ఘటన కు బాధ్యులైన అందరిపై చట్ట పరంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసినచలివేంద్రం వద్ద ఉన్న సిమెంట్ బెంచీలు, షెడ్, నీటి డ్రమ్ములను ధ్వంసం చేశారని లావణ్య ఆవేదన వ్యక్తం చేశారు. వేసవిలో ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాన్ని రాజకీయ కక్షతో అడ్డుకోవడం బాధాకరమన్నారు. నిందితులపై మరియు లారీ ఓనర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించాలని ఆమె డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు ,సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

# మండల ఉపసర్పంచ్‌ల అధ్యక్షుడిగా సుధాకర్

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాత వా



మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా గోలి సుధాకర్ ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నార అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానిం చారు ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గజవేనా సదయ్య , , సర్పంచ్ బంగారి రమేష్ , వివిధ గ్రామాల ఉపసర్పంచ్‌లు పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ధాన్యం,మక్కల కొనుగోళ్లు వేగవంతం చేయాలి



జ్షూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలంలోని వడ్కాపూర్,మండల కేంద్రంలోని మక్కల కేంద్రాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు.ఈ మేరకు శనివారం మక్కల కొనుగోళ్లు,లిఫ్టింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా రైతులకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద మక్కల లోడింగ్ ప్రక్రియను వెంటనే చేపట్టాలని సూచించారు.రవాణా పరంగా వాహనాల కొరత సమస్య తలెత్తకుండా చూడాలని,లారీల లభ్యత తక్కువగా ఉన్నచో ప్రత్యామ్నాయంగా స్థానికంగా అందుబాటులో ఉన్న ట్రాక్టర్లను ఉపయోగించుకొని మక్కల రవాణా వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జూలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మ పోచాలు,జూలపల్లి తహశీల్దార్ దత్తు ప్రసాద్,వివిధ శాఖల అధికారులు తదితరులు,జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

